సూర్య దినపత్రిక

www.suryaa.com



ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

ఆదివారం | 19 | జనవరి | 2025 | పేజీలు : 20


## అగ్ని గుండాలతో ముగిసిన బ్రహ్మోత్సవాలు

కనుల పండువగా వీరన్న పల్లకి సేవ, శోభయాత్ర

వీరభద్రుడి నామస్మరణతో మార్మోగిన కొత్తకొండ



2 లో

## ఎన్ కౌంటర్‌లో బడే చొక్కారావు మృతి

తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా దామోదర్ బాధ్యతలు

8 లో

చొక్కారావు స్వగ్రామం కాల్వపల్లి లో విషాదం

మావోయిస్టు పార్టీ కి కోలుకోలేని దెబ్బ





# కొంగొత్త ఆశలతో... పథకాల పండుగ

- 26 నుంచి నాలుగు పథకాల అమలుకు కసరత్తు
- కొనసాగుతున్న అర్హుల ఎంపిక
- క్షేత్ర స్థాయిలో సూక్ష్మ పరిశీలన
- ఫీల్ విజిట్ లో కలెక్టర్లు

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, జనవరి 18: ఈనెల 26న గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు సంబంధించి ఉమ్మడి జిల్లాలో లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ ప్రారంభమైంది. ఇప్పటికే క్షేత్ర స్థాయిలో ప్రజాపాలన దరఖాస్తులు, కుటుంబ సర్వేలో ప్రజలు పేర్కొన్న వివరాల ఆధారంగా ఇంటింటి సర్వే పూర్తయింది. అర్హులను గుర్తించేందుకు ఉమ్మడి జిల్లా లో అధికారులు ప్రతి గడపకు వెళ్లి వివరాలు యాప్ లో అప్ లోడ్ చేశారు. అక్కడక్కడ సమస్యలు ఉన్నా పరిష్కరిస్తున్నారు. ఈ క్రమంలో ఈనెల 26న గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉమ్మడి జిల్లాలో సంక్షేమ పథకాల పండుగ మొదలు కానుంది. ఈ మేరకు మిగతా 2లో..

## ఫుట్ బాల్ పోటీలను ప్రారంభించిన సిపి అంబర్ కిషోర్ ఝా



6 లో

## గ్రేడ్ 2 మున్సిపాల్టీగా నర్సంపేట




5 లో



# మారని భూ బకాసురులు

తీరు మార్చుకోని అధికారులు మల్లికుదుర్లలో ఆగని మట్టి దందా

స్థానిక మంత్రి, ఎమ్మెల్యే అండ ఉందని విర్రవీగుతున్న మట్టి దొంగలు

ఇప్పటికైనా అధికారులు స్పందించేనా లేదా వేచి చూడాల్సిందే!

6 లో

పరశురాంపల్లి గ్రామాన్ని కమ్మేస్తున్న

## బొగ్గు పొగ

పొగతో ఇబ్బందులు పడుతున్న గ్రామస్థులు

పట్టించుకోని సింగరేణి అధికారులు



2 లో



## అన్నారం దర్గాలో మొక్కులు చెల్లించుకున్న సిపి



పర్వతగిరి (జనవరి 18) సూర్య న్యూస్: పర్వతగిరి మండలంలోని అన్నారం షరీఫ్ దర్గా ఉర్సు ఉత్సవాలను పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారం దర్గాను సందర్శించారు. ఎస్సని సిఐని అడిగి బందోబస్తు విషయాలను అడిగి తెలుసుకున్నారు.విధులు సక్రమంగా నిర్వహించినందుకు అభినందించారు.ఈ సందర్బంగా దర్గా మత పెద్దలు సిపి నీ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ కమిషనర్ మొక్కులు చెల్లించుకుని ఉత్సవాల బందోబస్త్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిఐ రాజగోపాల్ ఎస్ఐ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## పరశురాంపల్లి గ్రామాన్ని కమ్మేస్తున్న బొగ్గు పొగ

### పొగతో ఇబ్బందులు పడుతున్న గ్రామస్థులు

### పట్టించుకోని సింగరేణి అధికారులు



గణపురం రూరల్, జనవరి 18 మేజర్ న్యూస్ సూర్య: ఓసి త్రీ సమీపంలో నిలువ చేసిన బొగ్గు కు నిప్పు అంటుకొని నిరంతరం మంటలు చెలరేగు తుండడంతో సమీప గ్రామమైన పరుశు రాంపల్లి ప్రజలు పొగతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఒకపక్క లారీలు వెళ్లే సమయంలో వచ్చే దుమ్ము తోనే ఇబ్బందులు పడుతున్న గ్రామస్థులు, బొగ్గు మంటల నుండి వచ్చే పొగ వల్ల సతమతమవుతున్నారు. బొగ్గు మంటలు చల్లారకపోవడంతో గ్రామాన్ని పొగ చుట్టుముడుతుందని దీంతో చిన్నపిల్లలకు శ్వాస కోస వ్యాధులు వచ్చే అవకాశం ఉందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరశురాంపల్లి గ్రామమే కాకుండా పరిసర గ్రామాలకు కూడా పొగ వ్యాపిస్తుందని ఓసి త్రీ కి వచ్చే అధికారులు పొగను చూస్తూ నిర్లక్ష్యం చేస్తున్నారే తప్ప పట్టించుకోవడంలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సింగరేణి అధికారులు స్పందించి బొగ్గు నుండి మంటలు రాకుండా నియంత్రించాలని పరిసర గ్రామాల ప్రజల డిమాండ్ చేస్తున్నారు.



# కొంగొత్త ఆశలతో ...

# పథకాల పండుగ

మొదటి పేజీ తరువాయి..

రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి జిల్లాల కలెక్టర్లకు అంతా సక్రమంగా సాగేలా దిశా నిర్దేశం చేసింది. ప్రజాపాలన లో దరఖాస్తుల ఆధారంగా స్క్రూటిని అయిన తరువాత క్షేత్ర స్థాయిలో పరిశీలించాల్సిన జాబితా ఆధారంగా అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలన ప్రారంభించారు. ఈనెల 20 వరకు ఈ ప్రక్రియ కొనసాగనుంది. 21 నుంచి 24 వరకు జరిగే గ్రామ, వార్డు సభల్లో వివరాలు వెల్లడిస్తూ జాబితా ఆమోదం పొందేలా చూడాలి. ఆ మోదం పొందిన జాబితా ఆధారంగా అసలైన లబ్దిదారులను ఎంపిక చేసి ఉన్నతాధికారులకు నివేదించనున్నారు. తుది జాబితా ఆధారంగా అర్హులైన వారికి 26 నుంచి పథకాల ప్రయోజనం చేకూరనుంది. ఇందుకు సంబం దించి క్షేత్ర స్థాయి పర్యటనలో పలు శాఖల అధికారులు, ఉద్యోగులు బిజీబి జీగా ఉంటు సర్వే ప్రక్రియలో నిమగ్నమయ్యారు. కలెక్టర్లు మొత్తం ప్రక్రియ ను క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ సర్వేను పరిశీలిస్తున్నారు. మరో వైపు ఈనెల 26 తరువాత సీఎం రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటన చేస్తానని ప్రకటించ డంతో ఉమ్మడి జిల్లా అధికారులు అప్రమ త్తం అవుతున్నారు. పథకాల అమ లు జరిగాక పంచాయతీ, మండల, జడ్పీ ఆ తరువాత పట్టణ పరిధిలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహిస్తారనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి.

### గ్రామ, వార్డు సభలే కీలకం....

ఈ నెల 20 లోగా నాలుగు పథకాలకు సంబంధించి దరఖాస్తుల క్షేత్ర స్థాయి పరిశీలన పూర్తి చేయాలని ప్రభుత్వ ఆదేశాలున్నాయి. క్షేత్ర స్థాయి లో సేకరించిన వివరాలను గ్రామ, వార్డు సభల్లో వెల్లడించి గ్రామ సభ ఆమోదం పొందిన తీర్మానాలను భద్ర పరచాలని ఆదేశాల్లో సూ చించారు. గ్రామ సభల నిర్వహణకు రెండు రోజుల ముందే సంబం ధిత గ్రామాలు, వార్డు ప్రజలకు సమాచారమివ్వాలి. 24వ తేది వరకు గ్రామ సభలు కొనసాగనున్నాయి.దీంతో నాలుగు పథకాలకు అర్హులైన లబ్దిదా రులను ఎంపిక చేసేందుకు గ్రామ సభలే కీలకం కానున్నాయి. ఈ ప్రక్రి య పూర్తికాగానే 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం నాలుగు పథకాలను అమలు చేయనుంది

### పథకాల పండుగ...

ఈ నెల 26న గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా , ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు శ్రీకారం చుట్టనుంది . రైతు భరోసా పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసేందుకు సిద్ధమవుతుంది ఇందులో భాగంగా అర్హుల జాబితా తయారు చేయడంలో నిమగ్నమైంది. సాగుకు యోగ్యం కాని భూములు, గుట్టలు, నివాసాలు కలిగిన ఇతర భూములు, వెంచర్లు, భూ సేకరణ కింద తీసుకున్న సాగు నీటి ప్రాజెకట్ల్ లు , చెరువులు, కాలువలు, రైల్వే లైన్ , రహదారుల కో సం తీసుకున్న భూముల వివరాలు అధికారులు సేకరిస్తున్నారు. వ్యవ సాయ అధికారులు రూపొందించిన జాబితాను క్షేత్ర స్థాయిలో సిబ్బంది పరిశీలిస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్లు పథకం గూడు లేని నిరుపేదలకు ఇళ్లు అందించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకం అములు చేయనున్నారు. ఇప్పటికే సర్వే పూర్తి కాగా అర్హులను ప్రకటించాల్సి ఉంది. ఒక్కో నియో జకవర్గానికి 3500 ఇళ్లు మంజూరు చేసిన విషయం తెలిసిందే. ఉమ్మడి జిల్లా పరిధిలో గిరిజన ప్రాంతాలతో సహా గ్రామ, పట్టణాల్లో నిర్వహించే సభల్లోనే అర్హులను ఎంపిక చేయనున్నారు.

### ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు ....

కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న వారికి భారీ ఊరట కలుగనుంది. ఇ ప్పటికే వేలాది మంది దరఖాస్తులు చేసుకున్నారు. పెళ్ల యిన వారు చిన్న పిల్లల పేర్ల మార్పులు , చేర్పులు, కుటుంబాల నుంచి వేరువేరుగా ఉన్న వారికి తెల్లరేషన్ కార్డుల అవసరం ఏర్పడుతోంది. ప్రస్తుతం పథకాలు రేషన్ కార్డుల ఆధారంగానే ఎంపిక చేస్తున్న తరు ణంలో కార్డుల కోసం అనేక మంది ఎదురు చూస్తున్నారు. ఇక భూమి లేని వారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఎకరానికి రూ. 12వేలు సాయం అందనుంది. ఇందుకు ఉపాధి హామి పథకంలో కనీసం 20 రోజులు పని దినాలు నమోదై ఉన్నవారికి అవకాశం కల్పిస్తారు.

## క్రీడలకు పెద్దపీట వేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

వరంగల్, జనవరి 18, మేజర్ న్యూస్ సూర్య: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో క్రీడలకు పెద్దపీట వేస్తున్నారని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. శనివారం బల్దియా ఆధ్వర్యంలో 2వ డివిజన్ లోగల రెడ్డి పురం లోని టీవీ ఎస్ఎస్ గ్రౌండ్ లో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని బల్దియా కు చెందిన ఉద్యోగులు సిబ్బందికి నిర్వహించిన క్రికెట్ పోటీలను కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే తో కలిసి మేయర్ ప్రారంభించారు. ఈ సందర్బంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్రం నుండి ఒలంపిక్స్ క్రీడల్లో దేశం తరపున ప్రాతినిధ్యం వహించేలా ముఖ్యమంత్రి ప్రత్యేకం గా క్రీడా పాలసినీ రూపొందించడానికి, ఇతర దేశాల్లో అవలంబిస్తున్న విధానాలను అధ్యయనం చేయడానికి ఆస్ట్రేలియాలో పర్యటిస్తున్నారని తెలిపారు. బల్దియా తరపున వివిధ క్రీడాంశాల్లో ఈ నెల 18 నుండి 24 వరకు పోటీలు నిర్వహించడం జరుగుతున్నదని, క్రికెట్, చేస్, బ్యాడ్మింటన్ తో పాటు ఇతర ఇండోర్ పోటీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. కార్పొరేటర్ లు, మీడియా ప్రతినిధులు, కాంట్రాక్టర్లు కూడా పోటీల్లో పాల్గొంటారని, మహిళా కార్పొరేటర్ లకు ఇండోర్ గేమ్స్ పురుష కార్పొరేటర్ లకు క్రికెట్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం తో పాటు ఒత్తిడిని జయించవచ్చునని ఈ సందర్భం గా మేయర్ అన్నారు.జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ అశ్వినీ తానాజీ మాట్లాడుతూ మేయర్ ఆదేశం మేరకు వివిధ క్రీడాంశాల్లో పోటీలను నిర్వహిస్తున్నామని ఔట్ డోర్



గేమ్స్ తో పాటు ఇండోర్ గేమ్స్ ను నిర్వహిస్తున్న మని బల్దియా ఉద్యోగులు సిబ్బంది తో పాటు కార్పొరేటర్లు కూడా ఇందులో పాల్గొని పోటీలను విజయవంతం చేయాలని కమిషనర్ తెలిపారు. మేయర్ కమిషనర్ లు బ్యాటింగ్ బౌలింగ్ చేసి పోటీలను ప్రారంభించారు. తొలి మ్యాచ్ లో శానిటరీ విభాగం అర్బన్ మలేరి యా జట్లు పోటీపడగా శానిటరీ జట్టు విజయం సాధించింది. కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా ,సి ఎం హెచ్ ఓ డా. రాజా రెడ్డి, పిఆర్ఓ ఆయూబ్ అలీ, డి ఎఫ్ ఓ శంకర్ లింగం, బయాలజిస్ట్ మాధవరెడ్డి ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, హార్టికల్చర్ అధికారులు రమేష్ లక్ష్మారెడ్డి ఏం హెచ్ ఓ డా.రాజేష్ వివిధ విభాగా లకు చెందిన అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేత



గీసుగొండ జనవరి18 మేజర్ న్యూస్ (సూర్య) గీసుగొండ గ్రామానికి చెందిన నజీమా బేగం అనే మహిళ బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో బాధపడుతూ 17వ తేది రాత్రి మృతి చెందారు.ఆమె అంత్యక్రియల సహాయార్థమై గీసుగొండ గ్రామానికి చెందిన రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్, ప్రజా సేవకులు పెగళ్ళపాటి లక్ష్మీనారాయణ రూ.5 వేలు, ప్రముఖ సైంటిస్ట్ డా.పసునూటి కళ్యాణ్ రూ.5వేలు చొప్పున రూ.10వేలు మృతురాలి పిల్లలకు అందచేశారు. కార్యక్రమంలో కర్ణకంటి రామ్మూర్తి,అనిల్ ,షరీఫ్ నరేందర్, శ్రీదర్, సోని,రహిం తదితరులు ఉన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణ ప్రారంభం



జఫర్ గడ్, జనవరి 18 మేజర్ న్యూస్ సూర్య; మండలం లోని తమ్మడపల్లి జి గ్రామంలో కడియం శ్రీహరి సహకారంతో మంజూరైన ఐదు లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్డు నిర్మాణ పనులను శనివారం కూరపాటి విజయ్ ఆధ్వర్యంలో స్టేషన్ ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ₹గుజ్జరి రాజు, మాజీ వైస్ చైర్మన్ మారపల్లి ప్రభాకర్, బ్లా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చిలువేరు శివయ్య,గద్ద కొమురయ్య,లోకిని సాయిలు,దాసరి నాగరాజు, చిలువేరు మల్లయ్య, మ్య పాషా,నక్క సోమయ్య, సింగరవేని నాగరాజు, కొంతం నగేష్,కూరపాటి ఎల్లయ్య, శాగ రాజు , మాచర్ల యాదగిరి, నక్క నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో మానసిక ప్రశాంతత




చిట్యాల, జనవరి18 మేజర్ న్యూస్: యోగాతో మానసిక ప్రశాంతతతో పాటు అన్ని విధాలుగా ఉపయోగపడుతుందని యోగా శిక్షకుడు రఘుపతి అన్నారు. శనివారం మండల కేంద్రంలోప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ బి శ్రీదేవి అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ యుగంధర్ ఆధ్వర్యంలో యోగ పై అవగాహన సదస్సును కల్పించారు. ఈ సందర్భంగా యోగా సాధకుడు రఘుపతి మాట్లాడుతూ యోగా అంటే శరీర, మనస్సు, భావోద్వేగం, శక్తి స్థాయిలను అభివృద్ధి చేసే వ్యాయామ సాధనల సమాహారమన్నారు. యోగాలో శారీరక భంగిమలు, శ్వాస పద్ధతులు, ధ్యానం వంటివని శరీర బలం, పెరుగుతుందని చెప్పారు. ఒత్తిడి తగ్గి నరాలు ఉపశమనం పొందుతాయని, మనస్సు ప్రశాంత నెలకొంటుందని విద్యార్థులు యోగతో ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా సర్వే నిర్వహించాలి



### సర్వే వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలి

### జిల్లా ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణారెడ్డి



గణపురం రూరల్ జనవరి 18 మేజర్ న్యూస్ సూర్య:పారదర్శకంగా సర్వే నిర్వహించాలని సర్వే వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలనిజిల్లా ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణారెడ్డి అన్నారు శనివారం గణపురం మండలం లక్ష్మారెడ్డిపల్లి, భూపాలపల్లి మండలం సుభాష్ కాలనిలో జరుగుతున్న రైతు భరోసా, ఆహార భద్రతా కార్డుల విచారణ ప్రక్రియను ఆయన తనిఖీ చేశారు. తనిఖీ లో నమోదు చేస్తున్న వివరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ది చేకూరేలా చేస్తున్న ఈ సర్వేలో అర్హులైన ఏ ఒక్కరు మిస్ కావొద్దని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా అధికారులు క్షేత్ర స్థాయిలో నిర్వహిస్తున్న విచారణ ప్రక్రియను ఈ నెల 20వ తేదీ వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. పలు సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం అర్హులను గుర్తించేందుకు సర్వే బృందాలు ఇంటింటికి తిరుగుతూ వివరాలను పరిశీలిస్తున్నారని తెలిపారు. క్షేత్రస్థాయి పరిశీలనలో సేకరించిన వివరాలను రిజిస్టర్లలో స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు . క్షేత్రస్థాయి విచారణ ఈ నెల 20వ తేదీ వరకు పూర్తి చేయాలని, 21 నుండి 24 వరకు గ్రామసభలు నిర్వహణకు సన్నద్ధం కావాలని అన్నారు. ఎలాంటి పొరపాటుకు తావులేకుండా పారదర్శకంగా లబ్ధిదారుల జాబితా రూపొందించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో క్షేత్రస్థాయిలో విచారణ కొనసాగుతోందని తెలిపారు. ముఖ్యంగా రైతు భరోసా పథకం ద్వారా అర్హులైన ప్రతి రైతుకు లబ్ది చేకూర్చేందుకు వీలుగా సాగుకు యోగ్యమైన భూములను సర్వే నెంబర్ల వారీగా వ్యవసాయ, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా నిర్ధారించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ఆహార భద్రతా కార్డులకు అర్హత కలిగిన కుటుంబాలకు అందించేందుకు వీలుగా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా విచారణ బృందాలు క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతున్నాయని తెలిపారు. ఈ నెల 20వ తేదీ నాటికి ఆయా పథకాల కింద అర్హులైన వారి జాబితాలను రూపొందించి, 21 నుండి 24వ తేదీ వరకు ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షణలో నిర్వహించనున్న గ్రామ సభలలో జాభితాను చదివి వినిపించడం జరుగుతుందన్నారుఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాధ్, గణపురం, భూపాలపల్లి తహసీల్దార్లు సత్యనారాయణ స్వామి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో సంక్షేమ పథకాలు ప్రతీ గడపకు చేర్చాలి

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి

మంగపేట, జనవరి 18, సూర్య(మేజర్ న్యూస్):ఇందిరమ్మ రాజ్యంలో సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క గడపకు చేర్చాలి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైలా జయరామ్ రెడ్డి అన్నారు. శనివారం మంగపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమిక్ష సమావేశంలో నిర్వహించగా మండల అధ్యక్షులు జయరాం రెడ్డి హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు ముందుకు తీసుకెల్లాలని అన్నారు. అందుకోసం ప్రతీ ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ కి సైనికుల్లా పని చేయాలని సూచించారు. అదే విధంగా ప్రజా ప్రభుత్వం మహి ళలకు రాష్ట్ర నలుమూలల ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించారని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఒక్కో ఇంటికి 200 యూనిట్ల గృహ జ్యోతి పథకం, చదువుకునే యువత కు విద్య వికాసం పథకం ఇస్తున్నారని తెలిపారు. గత బిఆర్ ఎస్ ప్రభుత్వం పదేండ్ల కాలం లో ఒక్క రేషన్ కార్డు కూడ ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం లో అర్హులు అయిన ప్రతి ఒక్క కుటుంబంకు రేషన్ కార్డు ను మంజూరు చేస్తూ ఫిబ్రవరి నుండి ఉచిత సన్న బియ్యం పంపిణీ చేయనున్నాం, అంతేకాకుండా సన్న వడ్ల కు 500 రూపాయలు బోనస్ ను అందిస్తున్నాం ప్రభుత్వం చేస్తున్నటువంటి ప్రజా పాలన అభివృద్ధి పనులను ప్రజల సంక్షేమ పథకాలను పల్లెల్లోని గడప గడప కు తీసుకెళ్లి ప్రజలకు అర్థం అయ్యే విధంగా వివరించాలని అన్నారు. అదేవిధంగా ములుగు జిల్లా లో గడిచిన సంవత్సర కాలంలోనే కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చాక మల్లంపల్లి ను నూతన మండలంగా ఏర్పాటుచేసి, ఏటూరునాగారం ను రెవిన్యూ డివిజన్ గా, ములుగు మండలాన్ని మున్సిపాలిటీగా, ఏటూరునాగారంలో బస్సు డిపో ఏర్పాటు చేసి, ములుగు అభివృద్ధి బాటలో ముందుగా ఉందని అన్నారు. రాబోయే రోజుల్లో మరెన్నో అద్భుతాలు జరుగుతాయని, కాంగ్రెస్ పార్టీ మరింత ముందుకు తీసుకోవడం కోసం ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు

# గడువులోగా పూర్తి చేయాలి



## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ ప్రతినిధి జనవరి18 మేజర్ న్యూస్(సూర్య): అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు గడువులోగా పూర్తి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శా రద అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అమ్మ ఆదర్శ పాఠశాలల పనులపై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద రివ్యూ సమావేశం నిర్వహించారు. సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పురోగతిపై అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, డిఆర్ఓ విజయలక్ష్మి లు సంబంధిత శాఖ డి ఈ ఓ,ఎంఈఓ లతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాలలో పనులు పూర్తయి ఎంబిల తో పాటు పూర్తయిన పనులకు ముందు తర్వాత ఫోటోలు తీసి జియో టాకిం గ్ చేసి ఫోటోతో పాటు ఎం బి లు అడ్మినిస్ట్రేషన్ మంజూరుకి ఇవ్వాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో మొత్తం మంజూరైన పనులు 1208 కు గాను 199 పనులు పెండింగ్ లో ఉన్నాయని మిగతా పనులు పూర్తి అయ్యాయని, పెండింగ్ పనులను రెండు రోజుల్లో పూర్తిచేసి ఎంబీలతో పాటు పనులకు ముందు తర్వాత ఫోటోలు తీసి జియో టాకింగ్ చేసిన ఫోటోలతో ఎం బి లు అడ్మినిస్ట్రేషన్ మంజూరుకి ఇవ్వాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఇఇపిఆర్ ఇజ్జగిరి, అమ్మ ఆదర్శ పాఠశాలల ప్లానింగ్ కో-ఆర్డినేటర్ విజయ్ కుమార్,సంబంధిత మండలాల ఎంఈఓ లు ఏఈలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




## గ్రేడ్ 2 మున్సిపాల్టీగా నర్సంపేట

నర్సంపేట, జనవరి 18, మేజర్ న్యూస్ (సూర్య): నర్సంపేట మండ లంలోని తొమ్మిది గ్రామాలను కలుపుతూ 30 వార్డులతో నర్సంపేట మున్సిపాలిటీ ని గ్రేడ్2 మున్సిపాల్టీగా అప్ గ్రేడ్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం గెజిట్ పబ్లికేషన్ ఇచ్చింది. ఎన్నో రోజులుగా నర్సంపేట మున్సిపాలిటీలో 9 గ్రామాలను విలీనం చేస్తున్నారని ప్రచారం జరిగింది. విలీనం చెయ్యొద్దు అని విలీన గ్రామ పంచాయతీల నుండి నిరసనలు కూడా తెలిపారు. విలీనం చెస్తే ఉపాధి హామీ పథకం పోతుందని, ఇంటి పన్ను, నల్ల పన్ను పెరిగి గ్రామీణ ప్రజలపై అధిక భారం పడుతుందని అధికారులకు వినతి పత్రాలు కూడా అందజేశారు. ఇప్పటికే 41 వేలకు పైచిలుకు జనాభా ఉన్న నర్సంపేట మున్సిపాల్టీ 2023 సంవత్సరంలోనే గ్రేడ్ 2 అప్ గ్రేడ్ అయినా ఎలెక్షన్ సమయము కావడం తో ఆ ప్రక్రియ అక్కడే ఆగిపోయింది. విలీన ప్రక్రియ ముందుకు వెళ్లడానికి మాజీ ఎంఎల్ఏ పెద్ది సుదర్శన్ రెడ్డి చొరవ చూపిన ఆ ప్రక్రియ ముందుకు వెళ్లలేదు. ప్రభుత్వ మారడం తో ఆ ప్రక్రియ ఆగి పోయింది అని విలీన గ్రామ ప్రజలందరు అనుకున్నారు. కానీ విలీన ప్రక్రియ చాపకింద నీరులా ముందుకు సాగింది. త్వరలో గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం ప్రభుత్వం గెజిట్ పబ్లికేషన్ ఇచ్చింది. త్వరలోనే విలీన ప్రక్రియ పూర్తి చేసి అప్ గ్రేడ్ చేస్తు జి ఓ వచ్చే అవకాశం ఉంది.

### మున్సిపాలిటీలో కలిసే గ్రామాలు

నర్సంపేట మున్సిపాలిటీలో కలిసే గ్రామాలు మహేశ్వరం, నాగూర్లపల్లి, మాదన్నపేట, ముగ్ధుంపురం, రాజపల్లి,రాజుపేట్,మొత్తోజీపేట్, పర్శనా యాక్ తండా, రాములునాయక్ తండా ఈ గ్రామాలతో ఇప్పటి వరకు 24 వార్డులుగా ఉండగా 30 వార్డుల నర్సంపేట మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ అవుతుంది.


# ప్రభుత్వ సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్

రఘునాథ పల్లి, జనవరి 18, మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. శనివారం జిల్లాలోని రఘునాథపల్లి మండల పరిధిలో జరుగుతోన్న కొత్త ఆహార భద్రత కార్డుల సర్వే తీరును జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ కుటుంబాల ఆదాయం, ఆస్తులు, పొలాల వంటి తదితర సమగ్ర వివరాలను సేకరించాలని, ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ అర్హులకు పకడ్బందీగా పథకాలను అమలు చేయాలని తెలిపారు. నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా ఆయా పథకాల అర్హుల ఎంపిక ప్రక్రియలో వేగం పెంచి, త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. అనంతరం మండలంలోని ఖిలాషాపూర్ లోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని, అశ్వరావుపల్లి గ్రామ పంచాయతీలో గల జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను సందర్శించి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మ ఆదర్శ పాఠశాలల కింద గుర్తించిన పనుల పురోగతిలో భాగంగా మిగిలిన పునరుద్ధరణ పనులను వేగవంతం చేసి సత్వరమే పూర్తిచేయాలని ఆదేశించారు. ఇంకా ఏమైనా మరమ్మతుల పనులు ఉంటే ఆయా పనులను వెంటనే గుర్తించి, ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. పరిశీలనలో అదనపు కలెక్టర్ వెంట ఈఈ పీఆర్ శ్రీనివాస రావు, డీఎస్సీడీఓ విక్రమ్, మండల ప్రత్యేక అధికారి జితేందర్ రెడ్డి, ఎంపిడిఓ శ్రీనివాస్, తహసీల్దార్ మోసిన్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.







# హాజరత్ మాషుఖ్ రబ్బానీ ఉర్సు ఉత్సవాలకు ఏర్పాట్లు చేయండి

## బల్దియా కమిషనర్ డా.అశ్వినితానాజీ వాకడే

వరంగల్ ,జనవరి 18, మేజర్ న్యూస్ సూర్య: హాజరత్ మాషుఖ్ రబ్బానీ ఉర్సు ఉత్సవాలకు ఏర్పాట్లు చేయాలని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. బల్దియా పరిధి 40వ డివిజన్ కరీమా బాద్ ఉర్సు దర్గా ప్రాంతములో ఈ నెల 22 నుండి 24 వరకు జరుగనున్న ఉత్సవాలకు చేయాల్సిన ఏర్పాట్లపై శనివారం కమిషనర్ వివిధ విభాగాల అధికారులతో కలిసి దర్గా ప్రాంతం లో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఉత్సవాల నేపథ్యం లో దర్గా ఆవరణ





పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉండేలా చూడాలని,గ్యాంగ్ వర్క్ ల ద్వారా క్లీనింగ్ ప్రక్రియ చేపట్టాలని, విస్తృతం గా లైటింగ్ ఏర్పాటు చేయాలని ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు జరగాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి, సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి డి సి కృష్ణారెడ్డి ఏం హెచ్ ఓ డా.రాజేష్ ఈ ఈ లు శ్రీనివాస్ మహేందర్, పీఠాధిపతులు నవీద్ బాబా,ఉబేద్ బాబా తదితరులు పాల్గొన్నారు

# మారని భూ బకాసురులు



హన్మకొండ ప్రతినిధి, జనవరి 18, మేజర్ న్యూస్ సూర్య: వేలేరు మండలం మల్లికుదుర్ల గ్రామ శివారులో భూ బకాసురులు మట్టిని సొమ్ము చేసుకుంటున్నారు. మల్లికుదుర్ల గ్రామంలో గత మూడు నాలుగు సంవత్సరాలుగా అక్రమ మట్టి రవాణా జరుగుతున్న స్థానిక నాయకులు, మైనింగ్, రెవెన్యూ అధికారులు స్పందించకపోవడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భూ బకాసురుల చేతివాటానికి అధికారులు అలవాటు పడ్డారని స్థానిక ప్రజలు వాపోతున్నారు. గ్రామంలోని గట్టు మల్లన్న దేవాలయ వెనుక భాగంలో సర్వేనెంబర్ 89 లో కొంత ప్రభుత్వ భూమి ఉంది, గుట్టకు ఆనుకొని ఉండటంతో కొందరు మట్టి మాఫియా నడుపుతున్నారు. స్థానిక గ్రామ ప్రజలు అడ్డుకోవడంతో మాకు దేవాదాయ శాఖ మంత్రి స్థానిక ఎమ్మెల్యే అండదండలు మెండుగా ఉన్నాయని బహిరంగంగానే విర్రవీగుతున్న ఎవరు స్పందించక పోవడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పలుమార్లు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి వారికి ఫిజికల్ గా వాహనాలు అప్పజెప్పినా మరుసటి రోజు నుంచే అదే వాహనాలు మళ్లీ మట్టి మాఫియా చేయడం పట్ల పోలీసుల చిత్తశుద్ధికి అద్దం పడుతోందని స్థానికులు చెప్పకనే చెబుతున్నారు. మల్లికుదుర్ల మాజీ సర్పంచ్ బట్టు ప్రభాకర్ వివరాలు వెల్లడిస్తూ గత రాత్రి మట్టి తవ్వకాలు జరుగుతున్న సమయంలో 100డయల్ చేయగా స్థానిక పోలీసులు 500 మీటర్ల దూరంలో పోలీసులు వాహనాన్ని ఆపి మట్టి మాఫియా కు సంబంధించిన ఫోటోలు తీసి ఉదయాన్నే స్టేషన్లో పొందుపరిచి ఫిర్యాదు చేయాలని, ఉన్నతాధికారులు ప్రస్తుతం స్పందించకపోవడంతో తామేమి చేయలేక వెను తిరుగుతున్నామని పోలీసులు తెలిపిన వివరాలను వెల్లడించారు. ఇలా రెవెన్యూ మైనింగ్ పోలీస్ వ్యవస్థలో ఉన్నత అధికారులు చేతివాటానికి అలవాటు పడి నిద్ర అవస్థలో ఉన్నారని గ్రామస్తులు మండిపడ్డారు. ఫిర్యాదు ఇచ్చిన తమపైనే కేసు నమోదు చేస్తామని భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు వెల్లడించారు. టిప్పర్ డ్రైవర్ కుమార్ వివరాలు వెల్లడిస్తూ నష్కల్ గ్రామానికి చెందిన కోతుల యాకయ్య తమను అక్కడికి పంపారని, గత సంవత్సరం నుంచే తాము ఈ అక్రమ మట్టి రవాణా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. అడ్డుకున్న స్థానికులపై దురుసుగా ప్రవర్తిస్తూ బలప్రయోగానికి పూనుకున్నారని స్థానికులు తెలిపారు. హిటాచి, టిప్పర్లను ఇప్పటికైనా స్థానిక అధికారులు స్వాధీనం చేసుకొని గ్రామ పంచాయతీకి నష్టపరిహారం చెల్లించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. దాదాపు 8 ఎకరాల్లో చెరువును తలపించే విధంగా మట్టి తవ్వకాలు జరిగాయని స్థానిక అధికారులు స్పందించకపోవడంతో జిల్లా యంత్రాంగమైనా స్పందిస్తారా లేదా అనేది వేచి చూడాల్సి ఉందిని అన్నారు.





# సూర్య కథనానికి స్పందన

### భవన యజమానులకు నోటీసులు

### కార్యదర్శులపై దురుసుగా ప్రవర్తించిన భవన యజమానులు



కాటారం, జనవరి 19, మేజర్ సూర్య న్యూస్: రేగుల గూడెం గ్రామపంచాయతీ లో అక్రమ నిర్మాణాలపై పంచాయతీ అధికారులు స్పందించారు. రేగుల గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని గంగారం ఎక్స్ రోడ్, దేవరాంపల్లి తదితర ప్రాంతాలలో ఇల్లు అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంలో శుక్రవారం సూర్య దినపత్రికలో ప్రచూరితమైన ‘ ఉదయం పూట అధికారులు దాడులు తిరిగి సాయంత్రం యధేచ్ఛగా నిర్మాణాలు‘ కథనానికి అధికారులు స్పందించారు. పలువురు అక్రమ నిర్మాణదారులకు శనివారం నోటీసులు జారీ చేశారు. ఇంటి నిర్మాణ పనులను అడ్డుకోవడంతో పంచాయతి కార్యదర్శులపై ఇబ్బందికరమైన పదజాలంతో గొడవకు దిగారు. తీవ్ర పదజాలంతో దూషించిన వ్యక్తులపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. పలుమార్లు నోటీసులు ఇచ్చిన ఇంటి నిర్మాణదారులు పనులను నిలుపుదల చేయకుండా నిర్మాణాలు చేపట్టడంతో తెలంగాణ నూతన పంచాయతీ రాజ్ చట్టం 2018 ప్రకారం అక్రమ నిర్మాణాలు చేపట్టి వారిపై తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల కార్యదర్శుల, కారోబార్ లు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

# ఫుట్ బాల్ పోటీలను ప్రారంభించిన సిపి అంబర్ కిషోర్ ఝా



హనుమకొండ ప్రతినిధి, జనవరి 18, మేజర్ న్యూస్ సూర్య: మూడవ వరంగల్ పోలీస్ కమిషనరేట్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2025 క్రీడా పోటీల్లో భాగంగా కాజీపేటలోని సెయింట్ గాబ్రియేల్స్ పాఠశాల మైదానంలో సెంట్రల్ జోన్, ఆర్మ్డ్ పోలీస్ విభాగాల మధ్య నిర్వహిస్తున్న ఫుట్ బాల్ మ్యాచ్ ను శనివారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ప్రారంభించారు. ముందుగా సిపి ఆటగాళ్లను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు.



# బ్యాంకుల భద్రత చర్యలను పటిష్టపరుచుకోవాలి

## ఏటూరు నాగారం ఎస్పీ శివ ఉపాధ్యాయ ఐపీఎస్

ఏటూరునాగారం. జనవరి 18.మేజర్ న్యూస్ సూర్య : ఏజెన్సీ గ్రామీణ ప్రాంతాలలో ఖాతాదారుల తో లావా దేవీలు నిర్వహిస్తున్న వివిధ శాఖలకు చెందిన ఆయా బ్యాంకులు భద్రత చర్యలను పటిష్ట పరచుకోవాలని. ఏటూరు నాగారం ఏ ఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్ అన్నారు.శనివారం ఏటూరు నాగారం మండల కేంద్రంలోని వివిధ శాఖలకు చెందిన బ్యాంకులను ఆకస్మాత్తుగా సందర్శించారు. బ్యాంకు పరిసర చుట్టు ప్రాంతాలను . బ్యాంకు లాకర్లను వాటి పనితీరును ఆయా బ్యాంకుల మేనేజర్లు సిబ్బందిలతో కలిసి పరిశీలించారు. బ్యాంకుల భద్రత చర్యలపై మేనేజర్ అకౌంటెంట్ సిబ్బందికి తగు సూచనలు సలహాలు చేశారు. ప్రతిరోజు బ్యాంకు మూసి వేసేముందు. లాకర్లు పనిచేస్తున్నాయా లేదా. పటిష్టంగా ఉన్నాయా లేదా. బ్యాంకు నగదు లావాదేవీలు ఎప్పటికప్పుడు సీసీ కెమెరాల పర్యవేక్షణలో సరిచూసుకోవాలి. రుణగ్రస్తులు. తమ బ్యాంకుల్లో తనక పెట్టిన బంగారం నిల్వ లు పర్యవేక్షణ







చేస్తూ సరిచూసుకోవాలన్నారు. ఏటీఎంలో వద్ద సీసీ కెమెరాలు అన్ని దిక్కుల ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. బ్యాంకులలో సీసీ కెమెరాలు నిత్యం పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని. తెలిపారు. అనునిత్యం అలర్ట్ గా ఉండాలని సూచించారు.పోలీస్ శాఖ అనునిత్యం తమకు అందుబాటులో ఉండి భద్రత చర్యలను పర్యవేక్షిస్తుందని. బ్యాంకుల పరిధిలో ఏమైనా భద్రత సమస్యలు తలెత్తుతే పోలీసు శాఖ వారికి సమాచారం భద్రత చర్యలను కట్టుదిట్టం చేసుకోవాలని అన్నారు. నిత్యం ప్రజారక్షనే ద్వేయంగా. ప్రజల ఆస్తులను ప్రభుత్వ ఆస్తులను సంరక్షిస్తూ. తమ ప్రాణాలు పణంగా పెట్టి భద్రత కల్పించడమే పోలీస్ శాఖ లక్ష్యమన్నారు. అనుమానస్పదంగా కొత్త వ్యక్తులు సంచరించినట్లయితే . పోలీస్ శాఖ వారికి సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్. ఎస్సై తాజుద్దీన్. పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కడియం శ్రీహరికి కాంగ్రెస్ కామెర్లు కమ్మినయ్



### అభివృద్ధి పేరుతో కడియం చెప్పేవి అన్ని అబద్ధాలే

### ఎన్ని నక్కజిత్తుల వేషాలు వేసిన ప్రజలు నమ్మరు

### స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయం

### బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య

స్టేషన్ ఘనపూర్, జనవరి 18,మేజర్ న్యూస్(సూర్య): 40 ఏండ్లు కాంగ్రెస్ ఊసెత్తని ఆ పార్టీకి ఓటు వేయనికడియం శ్రీహరికి కాంగ్రెస్ కామెర్లు కమ్మినట్లు మాట్లాడం సిగ్గుచేటని బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే,స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ తాటికొండ రాజయ్య విమర్శించారు. శనివారం జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలో బీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు మాచర్ల గణేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో రాజయ్య మాట్లాడారు.ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డి జైలుకు వెళ్లి వచ్చిన సంగతి మరచిన కడియం శ్రీహరి  కేసిఆర్, కేటీఆర్, హరీష్ రావు,కవిత లు జైలుకు వెళ్తారని మాట్లాడడం హాస్యాస్పదమన్నారు. కేసీఆర్,కేటీఆర్,హరీష్ రావు,కవితలను తిట్టడం ఆయనకు ఫ్యాషన్ అయిపోయిందని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీలో ఆ నలుగురి దగ్గర ఆంతరంగికుడిగా ఉన్నప్పుడు వాళ్ళ తప్పులు కడియంకు అప్పుడు కనిపించలేదా అని ప్రశ్నించారు. తన హయాంలో మంజూరు అయినటువంటి అభివృద్ధి పనులకు అడ్డుపడింది కడియమే అని ఆరోపించారు. అతని నోటికి ఎంత వస్తె అంత మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. అబద్ధాలు చెప్పడంలోఅక్కడ రేవంత్ రెడ్డి ఇక్కడ కడియం శ్రీహరి దొందు దొందే అని ఎద్దేవా చేశారు. మొన్నటి వరకు బీఆర్ఎస్ పార్టీలో ఉన్నటువంటి ఆయన నియోజకవర్గ అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లలేదని తన బిడ్డ కడియం కావ్య రాజకీయ భావిష్యత్తు కొరకు  పార్టీ మారాడని వ్యాఖ్యానించారు.బీఆర్ ఎస్ పార్టీలో పుట్టిన పిల్లలను కాంగ్రెస్ పార్టీ పిల్లలు అనడం శోచనీయమన్నారు.కడియంగోబెల్స్ ప్రచారం చేస్తూ ప్రజల ఉసురు పోసుకుంటున్నాడని పేర్కొన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు అడిగే ధైర్యం కాంగ్రెస్ వాళ్లకి లేదనిఓటు అడిగే సత్తా బీఆర్ఎస్ నాయకులకే ఉందన్నారు.రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయకుండా,రైతు బంధు వేయకుండా, సన్నాలకు బోనస్ ఇవ్వకుండా రేవంత్ రెడ్డి రైతుల ఉసురు పోసుకుంటున్నాడన్నారు. అభివృద్ధి పేరుతో కడియం శ్రీహరి చెప్పేవన్ని ప్రతి పాదనలు  మాత్రమేనని మంజూరీలు కాదన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరిని గెలిపిస్తా అని మిడిసిపడుతున్న కడియంను గ్రామాల్లోకి వస్తే తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు.

అభివృద్ధి పేరుతో కాంగ్రెస్ పార్టీలో అందళం ఎక్కిన ఆయనఎన్ని నక్కజిత్తుల వేషాలు వేసిన ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు.కేటీఆర్ పిలుపు మేరకు రైతులకు న్యాయం జరిగే వరకు త్వరలో మండలాల వారిగా దీక్షలు చేపడుతామని తెలిపారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు.ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ తాటికొండ సురేష్ కుమార్,మాజీ ఎంపీటీసీ కనకం స్వరూప గణేష్, మార్కెట్ మాజీ వైస్ చైరెమెన్ చల్లా చందర్ రెడ్డి, మార్కెట్ మాజీ డైరెక్టర్ రంగు హరీష్, జిల్లా నాయకులు ఆకుల కుమార్,మాచర్ల రఘురాములు ,కంసాని రాజీ రెడ్డి,గాదె పురుషోత్రం,గోవింద్ అశోక్, చింత శ్రీనివాస్,గుర్రం చిట్టిబాబు,మాతంగి దేవయ్య, మహబూబ్ పాషా,యూత్ నాయకులు గుండె మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



## అగ్ని గుండాలతో ముగిసిన బ్రహ్మోత్సవాలు

### కనుల పండువగా వీరన్న పల్లకి సేవ, శోభయాత్ర

### వీరభద్రుడి నామస్మరణతో మార్మోగిన కొత్తకొండ

భీమదేవరపల్లి, జనవరి 18(మేజర్ న్యూస్ సూర్య): శరభ.. శరభ.. జై వీరభద్ర అంటూ నిప్పు కణికలపై నడుస్తూ చేసిన వీరభద్రుడి నామస్మరణతో కొత్తకొండ మార్మోగింది. శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరి ప్రధాన ఘట్టమైన అగ్ని గుండాల కార్యక్రమం శనివారం తెల్లవారు జామున జరిగింది. వేకువ జామున ప్రభలు, మంగళ వాయిద్యాల మధ్య భక్తి పారవశ్యంతో అగ్ని గుండాల నుంచి నడిచారు. వేకువ జామునే జంగమ పూజారులు భంగిమఠం పరమేశ్వర్, వీరభద్ర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. కూష్మాండాలను ఛేదనం చేశారు. కోనేరులో పవిత్ర స్నానాలు ఆచరించిన భక్తులు నిప్పు కణికలపై నడిచి భక్తి భావాన్ని చాటుకున్నారు. ఆలయ ముఖ్య అర్చకులు మొగిలిపాలెం రాంబాబు మాట్లాడుతూ శివుడి జటా జూటం నుంచి వీరభద్రుడి ఆవిర్భావం, దక్ష యజ్ఞానికి ప్రతిరూపమే అగ్ని గుండమని తెలిపారు. ఇందులో భాగంగా అష్ట భైరవారాధన ప్రధానమైనదని స్వామివారికి అత్యంత ప్రీతిపాత్రమైనదని అన్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో కిషన్ రావు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా సకల సదుపాయాలు కల్పించారు.

#### వైభవంగా వీరభద్రుడి శోభాయాత్ర....

స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఉత్సవ మూర్తులకు పల్లకీ సేవ, శోభాయాత్ర నిర్వహించారు. ఈ నెల 10న అట్టహాసంగా ప్రారంభమైన కొత్తకొండ వీర భద్రస్వామి బ్రహ్మోత్సవాలు శనివారం రాత్రి జరిగిన స్వామి వారి శోభా యాత్ర తో ముగిశాయి. ఈ కార్యక్రమంలో జాతర చైర్మన్ కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా, ఆలయ ఈవో కిషన్ రావు, ఎంపీడీవో వీరేశం, ఎం పి ఓ నాగరాజు, సీఐ పులి రమేష్, ఎస్సైలు సాయిబాబు, దివ్య, ముల్కనూర్ పంచాయతీ కార్యదర్శి జంగం పూర్ణచందర్, ఆలయ అర్చకులు రాజయ్య, మొగిలిపాలెం రాంబాబు, వీరభద్రయ్య, వినయ్ శర్మ, శ్రీకాంత్, ధర్మకర్తల మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికి సంక్షేమ పథకాలు



## ఈవీఎం గోదాములను పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ ప్రతినిధి జనవరి18 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో జిల్లా గోదాములను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి శనివారం పరిశీలించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని ఈవీఎం గోదాములను కలెక్టర్ తనిఖీ చేసి,ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు,సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ తనిఖీలో తహసీల్దార్ ఇక్బాల్, నాయబ్ తహసీల్దార్ రంజిత్, మార్కెట్ కార్యదర్శి నిర్మల తదితరులు పాల్గొన్నారు.



### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

గూడూరు జనవరి 18 మేజర్ న్యూస్ (సూర్య ): అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారుశనివారం మండలంలోని నక్కబండ, దామరవంచ గ్రామ పంచాయితీలలో జరుగుతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, క్రొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల విచారణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నాలుగు పథకాల అమలుకు జిల్లాలో సర్వే ప్రక్రియ విచారణా బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ వివరాలను నమోదు చేయాలని అన్నారు. సర్వే నిర్వహణ ద్వారా పథకాల అమలకు లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. సర్వే నిర్వహణకు ప్రజల సహకారం అందించాలని ఆయన సూచించారు. ప్రభుత్వం ప్రకటించిన నాలుగు పథకాల లబ్ధి ప్రతి కుటుంబానికి అందేలా చర్యలు తీసుకోవడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన స్పష్టం చేశారు. రైతు భరోసాకు సాగులో ఉన్న భూముల వివరాలు నమోదుకు వ్యవసాయ, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా సర్వేలో పాల్గొని వ్యవసాయానికి అనువుగా లేని భూములు అనగా నాలాలు, కన్వర్షన్ అయిన భూములు, రియల్ ఎస్టేట్ భూములు, మైనింగ్ చేస్తున్న భూములు, ప్రభుత్వం ప్రాజెక్టులు కొరకు తీసుకున్న భూములు తదితర వివరాలను ఎలాంటి పొరపాటుకు తావులేకుండా పకడ్బందీగా నమోదులు చేయాలని తెలిపారు. సర్వేలో



ఏమైనా సమస్యలు వస్తే కారణాలను వ్రాయాలని సూచించారు. 16 నుండి 20వ తేది వరకు సర్వే జరుగుతుందని, 21 నుండి 24వ తేది వరకు గ్రామసభలు నిర్వహించి అర్హుల జాబితాను సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం సర్వే, గ్రామసభలు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, తహసిల్దార్ శ్వేత, అబ్దుల్ మాలిక్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌కౌంటర్‌లో బడే చొక్కారావు మృతి

### తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా దామోదర్ బాధ్యతలు

### చొక్కారావు స్వగ్రామం కాల్వపల్లి లో విషాదం

### మావోయిస్టు పార్టీ కి కోలుకోలేని దెబ్బ



ములుగు ప్రతినిధి/తాడ్వాయి , జనవరి 18, మేజర్ న్యూస్ సూర్య , మావో యిస్టు పార్టికి కోలుకోలేని దెబ్బ తగిలింది. ఛత్తీస్ గడ్ లో జరిగిన భారీ ఎన్ కౌంటర్ లో తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి బడే చొక్కారావు అలియాస్ దామోదార్ మృతి చెందారు. ఆయన తో పాటు 18 మంది మావోయిస్టులు కూడా మృతి చెందారు. రెండు రోజుల క్రితం ఛతీస్త గడ్ రాష్ట్రంలోని కాంకేర్, బీజాపూర్ జిల్లా లో జరిగిన ఎన్ కౌంటర్ లో దామోదర్ మృతి చెం దినట్లు మావోయిస్టు పార్టీ ధృవీకరించింది.

**దామోదార్ రావు స్వస్థలం కాల్వపల్లి గ్రామం...**

మృతి చెందిన మావోయిస్టు కీలక నేత బడే చొక్కారావు అలియాస్ దామోదార్ స్వస్థలం ములుగు జిల్లా కల్వపల్లి గ్రామం. ప్రస్తుతం ఆయన తెలంగాణ మావోయిస్టు పార్టీ సెక్రటరీగా ఉన్నారు. చిన్న తనంలోనే మావోయిస్టు పార్టీలో చేరిన దామోదార్ రావు అంచెలంచెలుగా ఎదిగారు. 30 ఏళ్ల పాటు పార్టీలో పని చేసిన దామోదార్ ఎన్నో ఏళ్లుగా పోలీసులకు మోస్ట్ వాంటెడ్ లిస్ట్ లో ఉన్నారు. దామోదార్ హెడ్ పై 50 లక్షల రివార్డ్ ఉంది.

# స్మార్ట్ సిటీ పనులు గడువులోగా పూర్తి చేయండి

### కమిషనర్ అశ్వినీ తానాజీ వాఖేడే

### పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష




వరంగల్, జనవరి 18, మేజర్ న్యూస్ సూర్య: గ్రేటర్ వరంగల్ పరిధిలో స్మార్ట్ సిటీ పథకం కింద కొనసాగుతున్న అభివృద్ధి పనులలో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని స్మార్ట్ సిటీ ఎండి, జిడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్వినీ తానాజీ వాఖేడే అధికారులను ఆదేశించారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయం లో ఇంజనీరింగ్, స్మార్ట్ సిటీ అధికారులతో స్మార్ట్ సిటీ పథకం కింద చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్మార్ట్ సిటీ పథకం కింద 944.67 కోట్ల రూపాయలతో 108 అభివృద్ధి పనులను చేపట్టగా అందులో ఇప్పటికే 57 పనులు పూర్తయినాయని, మిగిలిన వివిధ పనులు పురోగ దశలలో కొనసాగుతున్న 51



పనులను ఎట్టి ఎట్టి పరిస్థితుల్లోనూ మార్చి వరకు పూర్తి చేసేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలన్నారు. సమీక్షలో బల్దియా ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, స్మార్ట్ సిటీ పీఎంసి భాస్కర్ రెడ్డి, ఈ ఈలు మహేందర్, శ్రీనివాస్, శంతోష్ బాబు, డీఈ రవి కిరణ్, ఏఈ లు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 25 నుండే మేడారంలో వైద్యసేవలు

## జిల్లా వైద్యాధికారి గోపాల్ రావు

ములుగు రూరల్, జనవరి 18 ( మేజర్ న్యూస్ సూర్య) : మేడారం మినీ జాతరను పురస్కరించుకొని ఈ నెల 25 నుండే భక్తులకు మేడారంలో వైద్యసేవలు అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు తెలిపారు. జిల్లా కేంద్రంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ సమావేశమందిరంలో మేడారం సమ్మక్క - సారలమ్మ మినీ జాతర ఏర్పాట్లపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, వైద్యాధికారులు, ఫార్మసిస్టులు, సీనియర్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి గోపాల్ రావు మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మ మినీ మేడారం జాతరలో ముందస్తుగా ఈనెల 25 తేదీ నుండి జాతర చివరి వరకు ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామని, దానికనుగుణంగా డాక్టర్లను ఫార్మసిస్టులను, ఆరోగ్య కార్యకర్తలను, ఆశా కార్యకర్తలను నియమిస్తున్నామని ఆయన తెలిపారు. వైద్య సిబ్బంది మినీ జాతరలో భక్తులకు మెరుగైన





వైద్య సేవలు అందించడానికి ప్రణాళిక చేసుకొని ఉన్నతాధికారుల ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలన్నారు. మేడారం జాతరలో ప్రజాసేవలో వైద్యఆరోగ్యశాఖ ముందుండేలా కృషి చేయాలని వైద్యులకు, ఫార్మసిస్టులకు సూచించారు. జాతరకు ముందస్తు మందుల నిల్వలను, సర్జికల్ పరికరాలను చూసుకోవాలని, లేనియెడల జిల్లా కార్యాలయానికి ఇండెంట్ పెట్టాలని వైద్య అధికారులకు, ఫార్మసిస్టులకు సూచించారు. రోగులకు సేవలు నిమిత్తము పడకలను అందుబాటులో ఉండేటట్లు చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి విపిన్ కుమార్, ఐటిడిఏ డిప్యూటీ డి ఎం ఎచ్ ఓ క్రాంతి, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ పవన్ కుమార్, రణధీర్ డాక్టర్. చంద్రకాంత్ ఇన్చార్జి డెమో సంపత్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్ రావు, ఎన్ సి డి కోఆర్డినేటర్ వెంకట్ రెడ్డి , సీనియర్ అసిస్టెంట్ గణేష్, ఎన్ హెచ్ఎం అకౌంట్ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు, ఫార్మసిస్టులు పాల్గొన్నారు.

# సాంస్కృతిక కార్యక్రమాలను జయప్రదం చేయాలి



పర్వతగిరి (జనవరి 18) సూర్య న్యూస్: పర్వతగిరి మండల కేంద్రంలో 20వ తారీకు జరగబోయే సాంస్కృతిక ప్రదర్శనలు జయప్రదం చేయుటకై పర్వతగిరి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బర్ల యాకయ్య అధ్యక్షతన ముఖ్య అతిథులుగా మాసాని గోపాల్ జిల్లా అధికార ప్రతినిధి జిల్లా ధర్మయ్య మాదిగ లు మాట్లాడుతూ 20వ తారీకు జరగబోయే సంస్కృతిక ప్రదర్శనను కనివిని ఎరుగని రీతిలో జయప్రదం చేయాలని గ్రామానికి 20 డప్పులకు తగ్గకుండా రావాలని అధిక్రమంలో మాల సోదరులు అందరూ ఎస్సీల ఏబిసిడి వర్గీకరణకు మద్దతిస్తున్న బీసీ నాయకులను దుర్భాషలాడడం తగదని వెంటనే మీరు జ్ఞానోదయం అయ్యి వర్గీకరణకు సపోర్ట్ చేయాలని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో చిన్నపాక శ్రీనివాస్ కల్లెడ మాజీ సర్పంచ్ జంగిల్ బాబు దెబ్బట నర్సయ్య కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు యూత్ నాయకులు బుట్ల మధు బొట్ల భాస్కర్ నరుకుడు రవి వల్లందాస్ వెంకన్న మాసాని వెంకట్ మాసాని పురుషోత్తం మాసాని శ్రీనివాస్ డెక్క అశోక్ గడ్డం కృష్ణ ప్రవీణ్ కనకరాజు చిన్న పెళ్లి శ్రీకాంత్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# వెయ్యి గొంతులు లక్ష డప్పుల

# కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా దొగ్గెల రవి

రేగొండ,జనవరి 18,మేజర్ న్యూస్ (సూర్య): మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 'లక్ష డప్పులు వెయ్యి గొంతుల' కళాకారుల సంఘం భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడిగా భాగిర్తిపేట గ్రామానికి చెందిన దొగ్గెల రవి మాదిగ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని మాదిగ కళామండలి జిల్లా అధ్యక్షులు ఓనపాకల కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ.. రేగొండ మండలం భాగిర్తిపేట గ్రామానికి చెందిన రవి ఏమ్మార్పిఎస్ ఉద్యమంలో చురుకుగా గత కొన్ని సంవత్సరాలు నుంచి పనిచేయడంతో పాటు,తన డప్పుతో కళా ప్రదర్శనలు ఇస్తూ ఉద్యమాన్ని బలోపేతం చేయడంతో రవిని గుర్తించి నియమించడం జరిగిందన్నారు. అధ్యక్షులుగా ఎన్నికైన కళాకారుడు రవి మాట్లాడుతూ.. మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7 వ తేదీన జరిగే లక్ష డప్పులు వెయ్యి గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు



తనవంతుగా నిత్యం ఉమ్మడి మండలాలలో కళా ప్రదర్శనలు కొనసాగిస్తానని, అలాగే నా మీద నమ్మకంతో తనకు ఈ పదవి అప్పగించిన ఎమ్మార్పీఎస్ ఉద్యమకారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

సభ విజయవంతం కోసం మాదిగ కులాల నుంచి డప్పు కళాకారులందరూ ఇంటికో మనిషి ఒంటికోడప్పు వేసుకొని వర్గీకరణ సాధించుకునే దిశలో ముందుకు పోవాలని మాదిగ, మాదిగ ఉపకులాల నాయకులందరికీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్ల ప్రతాప్ మాదిగ, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్

## టిడిపి జిల్లా నాయకుడు ఆర్ పి గణేష్

## మండల కేంద్రంలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి



గణపురం, జనవరి18 మేజర్ న్యూస్ సూర్య: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ఎన్ టి ఆర్ అని టిడిపి జిల్లా నాయకులు రాజ్ పురోహిత్ గణేష్ పేర్కొన్నారు. స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 29వ వర్ధంతిని పురస్కరించుకొని గణపురం మండల కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ తెలుగుజాతికి, సంస్కృతికి భాషకు ఎనలేని సేవలందించాడని కొనియాడారు. అంతేకాక సినీ రంగంలో ప్రవేశించి పేద ప్రజలకు సేవ చేయాలని దృఢ సంకల్పంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి అనతి కాలంలోనే ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టి పేదల జీవితాల్లో వెలుగులు నింపాడని అన్నారు. అదేవిధంగా ముఖ్యంగా యువతకు రాజకీయాలను నేర్పి ఆదర్శవంతమైన పరిపాలన అందించిన మహానుభావుడు వ ఎన్టీఆర్ ఒక్కడేనని పేర్కొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన

# ఎమ్మెల్యే కడియం శ్రీహరి



జఫర్ ఘడ్, జనవరి 18 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని తమ్మడపల్లి (ఐ) గ్రామానికి చెందిన మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు రడపాక యాదగిరి(53) అనారోగ్యంతో మరణించడంతో శనివారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి వారి కుటుంబాన్ని పరామర్శించి మృతుడి పార్థివ దేహం పై పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పరామర్శించిన వారిలో తాజా మాజీ సర్పంచ్ గాదపాక అనిత సుధాకర్ బాబు స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# మృతురాలి కుటుంబానికి పరామర్శ



జఫర్ గడ్, జనవరి 18 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని ఓబులాపూర్ గ్రామంలో శనివారం కందిక ఎల్లమ్మ అనారోగ్యంతో మరణించడంతో పిఎసిఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు వారి కుటుంబాన్ని పరామర్శించి తన సంతాపాన్ని సానుభూతిని అదేవిధంగా మృతురాలి పార్థివ దేహం పై పూలమాలవేసి నివాళులర్పించారు. దహన సంస్కారాల కోసం 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# మండలంలో కలెక్టర్ పర్యటన



మంగపేట, జనవరి 18, సూర్య(మేజర్ న్యూస్): ములుగు జిల్లా మంగపేట మండలం లో కలెక్టర్ దివాకర టి.ఎస్ ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో గల సమ్మక్క సారలమ్మ మిర్చి ప్రాసెసింగ్ యూనిట్ సందర్శించి ' వృత్తి ' స్వచ్ఛంద సంస్థ అధికారుల నుండి దానికి సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మంగపేట బస్టాండ్ నిర్మాణ పనులు పరిశీలించి త్వరితగ గతిన పూర్తి చేయాలని ఆదేశించారు. బస్టాండ్ ఆవరణలో వర్షపు నీరు నిలువ ఉండకుండా చర్యలు చేపట్టాలని ఇరిగేషన్ శాఖ అధికారులతో అన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలో గల కేజీబీవీ పాఠశాలను సందర్శించి పాఠశాల ఆవరణలో డ్రైనేజీ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించాలని ఏఈ ని ఆదేశించారు. కార్యక్రమంలో మండల తాసిల్దార్ టి. రవీందర్, ఎంపీడీవో బద్రు నాయక్, అగ్రికల్చర్ ఆఫీసర్ ఎన్ చేరాలు మరియు తదితరులు పాల్గొన్నారు.



# సిపిఐ (ఎం) రాష్ట్ర మహాసభల గోడపత్రిక ఆవిష్కరణ




జఫర్ గడ్, జనవరి 18 మేజర్ న్యూస్ సూర్య:సిపిఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభల గూడ పత్రికను శనివారం మండల కేంద్రంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య, సిపిఎం మండల కార్యదర్శి గుండెబోయిన రాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ సిపిఐ(ఎం) 4వ తెలంగాణ రాష్ట్ర మహాసభలు సంగారెడ్డి జిల్లాలో ఈనెల 25 నుండి 28 వరకు నిర్వహించినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మూడు సంవత్సరాల లో చేసిన పోరాటాలను అనుభవాలను, ఎదురైన సమస్యలను సవాళ్లను రాష్ట్ర మహాసభలో చర్చించుకుంటామని తెలియజేశారు. రానున్న మూడు సంవత్సరాలలో చేయవలసిన కర్తవ్యాలను పోరాటాలను ఉద్యమాలను, భవిష్యత్తు కర్తవ్యాలను రాష్ట్ర మహాసభలో కార్యాచరణ ప్రకటిస్తారని వారు అన్నారు. మా సభలో పెద్ద ఎత్తున పాల్గొని సిపిఎం శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) మండల కమిటీ సభ్యులు కాటా సుధాకర్, ఐద జిల్లా కమిటీ సభ్యులు శోభ, మండల కమిటీ సభ్యులు ఎస్కే ఇక్బాల్, నల్ల తీగల శ్రీను, నాయకులు ఎర్ర రవి, నీరటి సారయ్య, వెంకటేష్, బొట్టు సమ్మయ్య, యాదయ్య, ముజాహిద్దీన్, పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఫ్లెక్సీలను చింపిన వారిపై చర్యలు తీసుకోవాలి



చిట్యాల, జనవరి 18 మేజర్ న్యూస్: మండలంలోని కైలాపూర్ గ్రామ శివారులో సంక్రాంతి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ ఫ్లెక్సీలను చింపి వేయడం సిగ్గుమాలిన చర్య అని మండల పార్టీ అధ్యక్షులు అల్లం రవీందర్ అన్నారు. శనివారం మండల కేంద్రం లో మాట్లాడుతూ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను కొందరు దుండగులు గురువారం రాత్రి కావాలని చింపి వేయడం జరిగిందన్నారు. వెకిలి చేష్టలు చేసిన వారు ఎవరు అయిన చిల్లర పనులు మానుకోవాలని అన్నారు. పది సంవ్సరాల బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో ఇలాంటివి జరగలేదనిని ఇలాంటి పనులకు పాల్పడటం సిగ్గు చేటన్నారు. ఏదైనా ఉంటే ప్రజాక్షేత్రంలో తేల్చుకోవాలని,ఇలాంటివి పునరావృత్తం కాకుండా చూడాలని కోరుతూ పోలీసు స్టేషను లో కూడా ఫిర్యాదు చేసినట్లు రవీందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు మడికొండ రవీందర్ రావు, ఎరుకొండ రాజేందర్, దామెర రాజు, చిలుముల రమణచారి పాల్గొన్నారు.

## ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కళాజాత అవగాహన కార్యక్రమం నిర్వహించిన డాక్టర్ మధుసూదన్



మహదేవపూర్ జనవరి 18 మేజర్ న్యూస్ సూర్య:గిరిజన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని గ్రామాలలో క్షయ నివారణ, కుష్టు నివారణ, మాతా శిశు సంరక్షణ, వ్యాధి నిరోధక టీకాలు, క్రిమి కీటకాల ద్వారా సంక్రమించే వ్యాధులు, రక్తహీనత, హెచ్ఐవి, ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు, వ్యాధులు ప్రబలకుండా తీసుకోచాల్సిన జాగ్రత్తల చర్యలు పట్ల కళాజాత ద్వారా కళాజాత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మధుసూదన్ తెలిపారు. కమిషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఆదేశానుసారం గిరిజన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని గ్రామాలలో కళాజాత కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మూడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలైన అంబటి పల్లి, ఆజాంనగర్, మహాముత్తారంలలోని 30 గ్రామ పంచాయతీలలో కళా జాత కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా అవగాహన కల్పించను న్నట్లు తెలిపారు.

## యువత క్రీడలలో రాణించాలి



జఫర్ గడ్, జనవరి 18 మేజర్ న్యూస్ సూర్య: యువత క్రీడలలో తమ నైపుణ్యాన్ని పెంపొందించుకొని రాణించాలని మాజీ సర్పంచ్ కుల్ల మోహన్ రావు, మండల మైనార్టీ నాయకులు ఎండి ముజిప్ లు ఉన్నారు. మండల కేంద్రంలో ప్రముఖ వ్యాపారవేత్త బజ్జూరి మణికాంత్ తన తండ్రి జ్ఞాపకార్థం సంక్రాంతి నుండి ప్రారంభించిన క్రికెట్ పోటీలు శనివారంతో ఆరో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా వారు క్రికెట్ టోనీని సందర్శించి సాగరం, తీగరం మ్యాచ్ ని టాస్ వేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టోర్నీ నిర్వాహ కమిటీ అధ్యక్షులు బజ్జూరి మణికాంత్, సాగరం మాజీ సర్పంచ్ బిక్షపతి, కాంగ్రెస్ నాయకులు ఎండి ముక్తార్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# సాగు భూములకే రైతు భరోసా



ధర్మారంలో వెంచర్లను పరిశీలించిన రెవెన్యూ, వ్యవసాయ అధికారులు

గీసుగొండ జనవరి 18 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోని ధర్మారం గ్రామ శివారులో వెంచర్లుగా మార్చిన సాగు భూములను గీసుగొండ తహాసిల్దార్ రియాజుద్దీన్,మండల వ్యవసాయధికారి పి.హరిప్రసాద్ బాబు పరిశీలించారు.ఈ సందర్భంగా తహాసిల్దార్ మాట్లాడుతూ వ్యవసాయ భూములను వెంచర్లు చేసి అమ్మిన రైతులు చాలావరకు నాలా కన్వర్షన్ చేసుకున్నారని,కొందరు కూడా ద్వారా కూడా అనుమతులు పొందాలని తెలిపారు.ఇంకా కొంతమంది తమ వ్యవసాయ భూములు రియల్ ఎస్టేట్ ప్లాట్లుగా మార్చుకున్నప్పటికీ నాలా కన్వర్షన్ చేసుకొని కారణంగా గతంలో రైతుబంధు పొందిన వారు ఉన్నారని, ఇట్టి కమర్షియల్ ప్లాట్లు,వెంచర్లను గుర్తించి ప్రభుత్వం నిర్దేశించిన విధివిధానాల ప్రకారంగా గ్రామ సభలో ప్రదర్శించి అట్టి సభ ఆమోదంతో రైతు భరోసా నుంచి తొలగించనున్నట్లు తెలిపారు.మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ మండలంలోని అన్ని రెవెన్యూ గ్రామాల పరిధిలో వ్యవసాయ విస్తరణాధికారులు రెవెన్యూ సిబ్బందితో కలిసి సాగుకు యోగ్యం లేని భూములను గుర్తించే పనిలో ఉన్నారని, సాగు యోగ్యమైన భూమి కలిగి ఉన్న లబ్ధిదారులకు మాత్రమే రైతు భరోసా వర్తిస్తుందని,రాళ్ల రప్పలతో ఉన్న భూములకు, రియల్ ఎస్టేట్ వెంచర్లకు, ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న వివిధ రకాల భూములకు ఇప్పటికీ పట్టాదారు పాసుబుక్కులు ఉన్నట్లయితే అట్టి సమాచారం గ్రామంలో తిరుగుతున్న తమ బృందాలకు అందించి ప్రభుత్వానికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వారి వెంట ధర్మారం క్లస్టర్ ఏఈవో కావ్య,సర్వేయర్ భాస్కర్, జూకూడా సర్వేయర్ అల్లం వేణు ఉన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

చిట్యాల, జనవరి 18 మేజర్ న్యూస్: టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్య మంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకలను శనివారం మండల కేంద్రంలో మండల నాయకులు కొత్తూరు జయపాల్ ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్ర పటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అభిమానుల కు పండ్లు బ్రెడ్ లను పంపిణీ చేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీ భూపాల పల్లి నియోజకవర్గం అడ హక్ కమిటీ సభ్యులు కోడెల భద్రయ్య మాట్లాడుతూ ఎన్టీఆర్ సినిమా రంగంలో అనేక పాత్రలు పోషించి నట సార్వభౌమ విశ్వ విఖ్యాత గా పేరు తెచ్చుకున్నారని చెప్పారు. ప్రజల కష్టాలను చలించిన ఎన్టీ రామారావు అనతి కాలంలోనే తెలుగు దేశం పార్టీ నీ స్థాపించి అధికారంలో వచ్చిన తర్వాత బీసీలకు పెద్దపీట వేసి అణగారిన వర్గాలకు రాజకీయ పునా దులు వేసిందన్నారు. స్థానిక సంస్థల్లో బీసీ లకు రిజర్వేషన్లు తెచ్చిన మహనీయుడని అని అన్నారు. మహిళలకు ఆస్తిలో హక్కు రెండు రూపాయల కిలో బియ్యం, జనతా వస్త్రాలు, ప్రజల వద్దకే పాలన అని మండల వ్యవస్థ ను తెచ్చి జన రంజక పాలన తెచ్చాడని పేర్కొన్నారు. తెలంగాణలో ప్రజలను పట్టి పీడిస్తున్న పటేల్ పట్వారి వ్యవస్థను రద్దు చేసి ప్రజల కొరకే పాటుపడిన వ్యక్తి అని కొనియాడారు. నిత్యం ప్రజల్లో ఉందాం అని నినదించి ప్రజా రంజకంగా పాలించిన అందించిన నాయకుడు ఎన్టీఆర్ అని అన్నారు. కేంద్ర



ప్రభుత్వం నటరత్న ఎన్టీ రామారావు కు భారత రత్న అవార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదును ఈ నెల 31 వరకు పొడిగించారని రెన్యూవల్, కొత్తది చేసుకునే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దూడపాక సాంబయ్య, గుమ్మడి శంకర్, సామల సాంబయ్య, సూత్రపు వంశీ, కుర్ర సుబ్బారావు, మల్లయ్య, మోదుగుల రామారావు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపురంలో ప్రశాంతంగా ముగిసిన నవోదయ పరీక్షలు

వెంకటాపురం నూగూరు, జనవరి 18 సూర్య మేజర్ న్యూస్: ములుగుజిల్లా వెంకటాపురం మండల కేంద్రం లోనీ జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ లో శనివారం నిర్వహించిన జవహర్ నవోదయ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. వెంకటా పురం,వాజేడు, చెర్ల మండలాలకు చెందిన 112 మంది విద్యార్థులువెం కటాపురం పరీక్షా కేంద్రానికి తెలుగు సబ్జెక్టులో 45 మంది విద్యార్థులు, ఇంగ్లీషు సబ్జెక్ట్ నుండి 67 మంది విద్యార్థులు పరీక్షలు రాసేందుకు హాల్ టికెట్లు పొందారు. వీరిలో 12 మందివిద్యార్థులు పరీక్షలకు హాజరు కాలేదు. వంద మంది విద్యార్థులు వెంకటాపురం పరీక్షా కేంద్రంలో పాల్గొన్నారు ఉదయం 11:30 గంటల నుండి మధ్యాహ్నం ఒకటిన్నర గంటల వరకు పరీక్ష సమయం






అమల్లో ఉందివిద్యార్థులు వారి తల్లిదండ్రులు వెంకటాపురం పరీక్షాకేంద్రానికి చేరుకోవడంతో జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ నందునవోదయ పరీక్షల సందడి నెలకొన్నది. పరీక్షా కేంద్రంవద్ద సిఆర్పిఎఫ్ సివిల్ పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. పరీక్షా కేంద్రాన్ని మండల తాసిల్దార్ లక్ష్మీరాజయ్య సందర్శిం చారు. వెంకటాపురం బండారి కుమార్ ఎస్సై కొప్పుల తిరుపతిరావు కూడా పరీక్షా కేంద్రాన్ని పర్యవేక్షించారు. పాలేరు నవోదయ పాఠశాల నుండి పరిశీల కులు రాధాకృష్ణ,వెంకటాపురం పరీక్షల నిర్వహణ అధికారి, పాఠశాల ప్రధానో పాధ్యా యులు, మండల విద్యాధికారి జీ.వీ.వి. సత్య నారాయణ ఆధ్వర్యంలో పరీక్షలు ప్రశాంతంగా ముగిశి నట్లు అధికారులు తెలిపారు.



## టియుడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా సభ్యత్వ నమోదు కార్యక్రమం



వరంగల్ ప్రతినిధి జనవరి18 మేజర్ న్యూస్ (సూర్య): శనివారం వరంగల్ జిల్లా టియుడబ్ల్యూజే( ఐజేయు) సభ్యత్వ నమోదు కార్య క్రమం వరంగల్ తూర్పు జర్నలిస్టుల పరపతి సంఘం భవనం లో యూనియన్ రాష్ట్ర నాయకులు దాసరి కృష్ణారెడ్డి,రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడి పెల్లి మధు లు అట్టహాసంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు శ్రీరామ్ రామచందర్, ప్రధాన కార్యదర్శి మట్ట దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో తూర్పు జర్నలి స్టులు ఉత్సాహంగా పాల్గొని సభ్యత్వము నమోదు చేసుకున్నారు.ఈ కార్యక్రమానికి యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు పెండెం వేణుమాధవ్, కంకణాల సంతోష్, సీనియర్ నాయకులు పిన్న శివకుమార్,గడ్డం కేశవమూర్తి,నేషనల్ కౌన్సిల్ సభ్యులు సంగోజు రవి, మిద్దెల రంగనాథ్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు గడ్డం రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్, వడిచెర్ల శ్రీనివాస్, బుదారపు శ్రీనివాస్,జన్ను స్వామి,సామల సూర్య ప్రకాష్ జర్నలిస్టు నాయకులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

### కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్ నాయకుడు బొల్లు రమేష్ కుమార్ ముదిరాజ్



తాడ్వాయి జనవరి 18 మేజర్ న్యూస్ సూర్య: అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బొల్లు రమేష్ కుమార్ ముదిరాజ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 డిసెంబరు 7న కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రమా ణస్వీకారం చేసిన వెంటనే డిసెంబరు 9న రాష్ట్రంలో మహిళలకు మహాలక్ష్మి పథకంతో ఉచితంగా బస్సు ప్రయాణం కల్పించింది. ఎన్నికల ముందు వాగ్దానం చేసిన,ఆరు పథకాలలో దేశంలో ఎక్కడా లేనివిధంగా 25 లక్షల 65 వేల మంది రైతన్నలకు ప్రతి రైతుకు రెండు లక్షల చొప్పున 22,000 కోట్లు మాఫీ అయిందని దేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా భూమి లేని నిరుపేద వ్యవసాయ కూలీలకు 12000 వేలు వరి పండించే రైతులకు భరోసా కల్పించే విధంగా సన్న వడ్లు పండించే రైతులకు 500 బోనస్ ప్రభుత్వం ఇస్తున్నది. గత టీఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలలో ఒక్క తెల్ల రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం జనవరి 26 నుండి కొత్త రేషన్ కార్డులకు స్వీకరిస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్లకు అర్హులు అయినవారికి జనవరి 31 లోపు ఇండ్లని మంజూరు చేస్తున్నారని ఆయన అన్నారు.

# రైతులు నాణ్యమైన మిర్చి విత్తనాలను ఎంచుకోవాలి

**మారుతున్న వాతావరణానికి అనుకూలంగా సీడ్స్ వేసుకోవాలి**

**వైరస్ తెగుళ్లను తట్టుకునే సీడ్స్ ను ఎంచుకోవాలి**

**రైతు రుణ విముక్తి కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు**

**విమల సీడ్స్ వారి మిర్చి ప్రదర్శన క్షేత్రంలో నాగుర్ల**

పరకాల ,జనవరి 18, మేజర్ న్యూస్ సూర్య: రైతులు నాణ్యమైన మిర్చి విత్తనాలను వాడినట్లయితే అధిక దిగుబడి సాధించవచ్చని, మారుతున్న వాతావరణానికి అనుకూలంగా అధిక వైరస్ వంటి తెగుళ్లను తట్టుకొని నిలబడే మిర్చి విత్తనాలను రైతులు సాగు చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విముక్తి కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం విమల్ సీడ్స్ వారి అది త్రీ 2277 అనే నూతన మిర్చి వంగడాన్ని భూపాలపల్లి జిల్లా, చిట్యాల మండలం జూకల్ గ్రామానికి చెందిన గుర్రం






మహేందర్ తన వ్యవసాయ క్షేత్రంలో సాగు చేస్తున్నారు. మిర్చి పంట అధిక పూత,అధిక ఖాతా కాయడంతో ఆ వ్యవసాయ క్షేత్రాన్ని తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విముక్తి కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుకూలంగా మిర్చి వంగడాలను ఎంచుకోవాలని, కొత్త సాంకేతికతతో తయారయ్యేటు వంటి విమల్ సీడ్స్ వారి అధిత్రి 2277 అనే వంగడం పరకాలలోని పరమేశ్వర ఆగ్రోస్ ఏజెన్సీ ద్వారా విక్రయించి రైతు పెట్టడం జరిగిందని అన్నారు. ఈ మిర్చి పంట బాగా పూత, ఖాతా, కాసిందని పేర్కొన్నారు. ప్రస్తుతం మిర్చి పంటలో వచ్చేటువంటి తెగుళ్లను తట్టుకొని పెద్ద మొత్తంలో చెట్లకు అధిక మిరపకాయలు పడ్డాయని అధిక దిగుబడి సాధించవచ్చని తెలిపారు. రైతుకు అధిక దిగుబడి వస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. మిర్చి పంట, ఇతర పంటలు వేసేటువంటి రైతులు కూడా నూతన సాంకేతికతతో వచ్చేటువంటి వంగడాల వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించి బాగా దిగుబడి వచ్చే విధంగా ఉన్నట్లయితేనే అటువంటి నూతన రకాలను కొనుగోలు చేసి వేసుకోవాలని అన్నారు. చుట్టుప్రక్కల నుండి వచ్చినటు వంటి సుమారు 400 మంది రైతులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో విమల్ సీడ్స్ మేనేజర్ అమ్మి రెడ్డి రాజు, విమల్ సీడ్స్ డిస్ట్రిబ్యూటర్ , పరమేశ్వర ఆగ్రో ఏజెన్సీస్ దేవ సతీష్, డిస్ట్రిబ్యూటర్ దేవ సందీప్, విమల్ సీడ్స్ ఎండిఓ లు కొడారి రాజు, నాగుర్ల విక్రమ్ తో పాటు రైతులు పాల్గొన్నారు.







# గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగుల ఉసురుపోసుకున్నది

స్టేషన్ ఘనపూర్, జనవరి18,మేజర్ న్యూస్(సూర్య):గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగుల ఉసురుపోసుకున్నదని కాంగ్రెస్ పార్టీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ కొలిపాక సతీష్ విమర్శించారు.జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలో శనివారం విలేకర్లతో సతీష్ మాట్లాడారు. మాజీ మంత్రి కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఇష్టానుసారంగా మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలలో మహిళలకు ఉచిత బస్ ప్రయాణం తప్ప ఏ ఒక్కటి అమలు చేయలేదని అనడం హాస్యాస్పదామన్నారు.గ్రామాల్లోకి వెళ్లి అడుగుదామని ఇచ్చిన హామీలను నెరవేర్చినట్లైతే కేటీఆర్ తన ముక్కు నేలకు రాసి రాజకీయ సన్యాసం తీసుకుంటానని లేకపోతె సీఎం రేవంత్ రెడ్డి ముక్కు నేలకు రాసి రాజకీయ సన్యాసం తీసుకోవాలని సవాల్ విసరడం సిగ్గుచేటన్నారు. కేటీఆర్ కు దమ్ము ధైర్యం ఉంటే కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక తెలంగాణ ఇచ్చాక మీరు 10 సంవత్సరాల కాలం అధికారంలో ఉన్నారు ఎన్నికల్లో సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు ఇంటికొక ఉద్యోగం, అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు,నిరుద్యోగులకు 3016.దళితులకు దళిత బంధు, రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ, కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య,ప్రతి నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగునీరు ఇచ్చిన హామీలు తుంగలో తొక్కారని ఎద్దేవా చేశారు. అలాగే అమరవీరుల కుటుంబాలకు 10 లక్షల ఆర్థిక సహాయంతో పాటు ఇంట్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తానని పూర్తి స్థాయిలో ఇవ్వలేదన్నారు. వీటి పైన తెలంగాణ రాష్ట్రంలో ఏ గ్రామానికైనా సరే కాంగ్రెస్ కార్యకర్తలమైన తాము వస్తామని అందుకు కేటీఆర్ సిద్ధంగా ఉండాలన్నారు. మీరు ఇచ్చిన హామీలను నెరవేర్చినట్లైతే తాము కేటీఆర్ పాదాలను పాలతో కడిగి నెత్తిన చల్లుకుంటామని లేనట్లయితే మీరు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాళ్ళు పట్టుకుని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పైకి మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్న కేటీఆర్ నల్లమల పులి (రేవంత్ రెడ్డి) చూసి తోక ముడుచుకోవాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే ఉచిత బస్,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్,200 యూనిట్లు కరెంట్ ఫ్రీ,ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ళు, రైతులకు2 లక్షల రుణమాఫీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ10 లక్షల రూపాయలు వీటితో పాటు ఉచిత విద్యా,వైద్యం రాష్ట్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు



చేపట్టారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ జానిబాబా, జిల్లా నాయకులు మామిండ్ల శ్రీనివాస్, నక్క పాపయ్య,శివునీపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు నీల రాములు,కొండ వేణు,ఎన్ ఎస్ యూఐ నాయకులు మహేష్,జంపాల శ్రీనివాస్,రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

### విద్యుత్ షాక్ కు గురై ఐలయ్య బావి తండా వాసి హబ్సిగూడలో మృతి



ఇనుగుర్తి, జనవరి 18, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండలంలోని ఐలయ్య బావి తండాకు చెందిన జాటోత్ బాలు (38) శుక్రవారం రాత్రి విద్యుత్ షాక్ కు గురై మృతి చెందిన సంఘటన హైదరాబాద్ లోని హబ్సిగూడ సైంటిస్ట్ కాలనీలో చోటుచేసుకుంది.కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం జాటోత్ బాలు మరియు అతని భార్య శాంతి ఉపాధి కోసం గత కొద్ది సంవత్సరాల క్రితమే హైదరాబాదుకు వెళ్ళిపోయి హబ్సిగూడలోని సైంటిస్ట్ కాలనీలో ఒక భవనంలో అద్దెకు ఉంటూ జాటోత్ బాలు అదే కాలనీలో వాచ్మెన్ గా ఉద్యోగం చేస్తున్నాడు.ఇదే క్రమంలో శు క్రవారం రాత్రి మూడంతస్తుల భవనానికి పైన ఉన్న శుభనందిని చిట్ ఫండ్ కంపెనీకి సంబంధించిన హోర్డింగ్ బోర్డ్ ను తొలగించడానికి ఆ భవనం యజమానితో వెయ్యి రూపాయలకు బేరం కుదుర్చుకొని తన బావమరిది మల్లేష్(35) తో కలిసి భవనం పైకి వెళ్లి త్రాడు సహాయంతో హోర్డింగ్ బోర్డును క్రిందకు దించే క్రమంలో ఒకవైపు కట్టిన త్రాడు తెగిపోవడంతో అది కాస్త పక్కనే ఉన్న 11కేవి హై టెన్షన్ విద్యుత్ తీగల మీద పడి షార్ట్ సర్క్యూట్ అయి మంటలు చెలరేగడంతో కరెంట్ షాక్ తగిలి షార్ట్ సర్క్యూట్ ద్వారా చెలరేగిన మంటల్లో చిక్కుకొని అక్కడికక్కడే ఇద్దరు మృతి చెందారు.అగ్నిమాపక మరియు పోలీస్ సిబ్బంది వారిని రక్షించడానికి ప్రయత్నాలు చేసినప్పటికీ విఫలమైనట్లు సమాచారం.మృతుడు బాలుకి భార్య శాంతి,కూతురు సౌమ్య,కుమారుడు ప్రణీత్ లు ఉన్నారు.

### మాలమహానాడు పసుల రామ్మూర్తి పై చర్య తీసుకోవాలి ఎమ్మార్పీఎస్ నాయకులు దంతాలపల్లి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు



దంతాలపల్లి జనవరి18 (సూర్య మేజర్ న్యూస్): ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపనకు మందకృష్ణ మాదిగ పై.మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు గా కొనసాగుతున్న పసుల రామ్మూర్తి చేసిన వ్యాఖ్యలు ఈరోజు ప్రధాన పత్రిక ఆధారంగా నిన్న మాట్లాడిన మాటలు రికార్డుగా దానిపై ఎంఆర్పిఎస్ తీవ్రంగా ఖండిస్తుంది 30 సంవత్సరాలుగా సామాజిక న్యాయం కోసం సంపన్న పంపిన రిజర్వేషన్ల కోసం అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ ఎస్సి వర్గీకరణకు అన్ని ప్రభుత్వాలు అన్ని, మేధావి వర్గం, ఎస్సీ ఎస్టీ. బీసీ, మైనార్టీ అగ్రకులాలు, సైతం వర్గీకరణ సమర్థిస్తూ మద్దతిస్తున్న తీరును గర్వించదగ్గ పోరాట స్ఫూర్తిని నిలువెత్తు నిదర్శనం సామాజిక ఉద్యమాలకు సారధిగా కొనసాగుతున్న అమ్మినవా అంబేద్కర్ అయినటువంటి మందకృష్ణ మాదిగ మీద అనుచిత వ్యాఖ్యలు చేస్తూ కొట్టి చంపుతామని బెదిరింపులకు పాల్పడుతూ డాక్టర్లు చేసిన రామ్మూర్తి పై తక్షణమే అత్యాయత్నం కేసు నమోదు చేయాలని ప్రజాస్వామ్య పద్ధతిలో సమాజం లో దోషిగా నిలబడ్డ మానస స్వార్థపరులైన ఇలాంటి స్వార్థ దుర్మార్గులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.

# రైతులు నాణ్యమైన మిర్చి విత్తనాలను ఎంచుకోవాలి




## మిర్చి ప్రదర్శన క్షేత్రంలో నాగుర్ల

చిట్యాల, జనవరి 18 మేజర్ న్యూస్: మారుతున్న వాతావరణానికి తెగుళ్లను తట్టుకునే నాణ్యమైన మిర్చి విత్తనాలను రైతులు ఎంపిక చేసుకోవాలని రైతు రుణ విముక్తి కమిషన్ మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం మండలంలోని జూకల్ గ్రామానికి చెందిన గుర్రం మహేందర్ వ్యవసాయ క్షేత్రంలో విమల్ సీడ్స్ అదిత్రీ 2277 నూతన మిర్చి వంగడాన్ని రైతులతో కలిసి పరిశీలించారు. మారుతున్న కాలానికి అనుకూలంగా మిర్చి వంగడాలను ఎంచుకోవాలని, కొత్త సాంకేతికతతో విమల్ అది త్రీ రకం మిర్చి పంట పూత, ఖాతా, కాసిందని తెగుళ్లను తట్టుకొని చెట్లకు అధిక దిగుబడులు వచ్చాయన్నారు. మిర్చి పంట, ఇతర పంటలు వేసేటువంటి రైతులు నూతన సాంకేతికతతో కూడిన వంగడాల పరిశీలించి నూతన రకాలను కొనుగోలు చేసి వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విమల్ సీడ్స్ మేనేజర్ అమ్మిరెడ్డి రాజు, డిస్ట్రిబ్యూటర్, పరమేశ్వర ఆగ్రో ఏజన్సీస్ దేవా సతీష్, డిస్ట్రిబ్యూటర్ దేవ సందీప్, ఎండిఓ లు కొడారి రాజు, నాగుర్ల విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# వీరభద్ర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే కడియం



భీమదేవరపల్లి, జనవరి 18 (మేజర్ న్యూస్ సూర్య):ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొత్తకొండ కోర మీసాల వీరభద్ర స్వామిని శనివారం మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి దర్శించుకున్నారు. వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని వీరభద్ర స్వామి సేవలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యే కి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. వీరభద్ర స్వామిని దర్శించుకొని కోడె మొక్కులు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ మండపంలో స్వామివారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలతో ఎమ్మెల్యేని ఘనంగా సత్కరించారు. ఇందులో జాతర చైర్మన్ కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా, ఈఓ కిషన్ రావు, అర్చకులు ఉన్నారు.

# బ్రహ్మోత్సవాల్లో సేవలు భేష్



### కొత్తకొండ జాతరలో విశిష్ట సేవలు

### పలువురిని సన్మానించిన ఆలయ చైర్మన్, ఈఓ

భీమదేవరపల్లి, జనవరి 18(మేజర్ న్యూస్ సూర్య):ప్రముఖ పుణ్యక్షేత్రం కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా ముగిసాయి. ఈనెల 10న వీరభద్ర స్వామి కళ్యాణం తో మొదలైన బ్రహ్మోత్సవాలు, శనివారం అగ్నిగుండాల కార్యక్రమంతో ఘనంగా ముగిసాయి. కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయంలో జరిగిన బ్రహ్మోత్సవాల ప్రధాన ఘట్టాల్లో పలువురు అందించిన సేవలు భేషుగ్గా ఉన్నాయని జాతర చైర్మన్ కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా, ఆలయ ఈఓ కిషన్ రావు కొనియాడారు. జాతరలో శనివారం జరిగిన అగ్నిగుండాల కార్యక్రమం అనంతరం జాతరలో సేవలందించిన పారిశుద్ధ్య కార్మికులు, పంచాయతీ కార్యదర్శులు, పోలీసులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఈఓ కిషన్ రావు మాట్లాడుతూ జాతరలో ప్రతి ఒక్కరూ వారి విధుల ప్రకారం పనిచేసి జాతర ప్రధాన ఘట్టాల ప్రక్రియను దిగ్విజయంగా పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా పారిశుద్ధ్య కార్మికులు చేసిన సేవలను వెలకట్టలేమని వారు తమకు మార్గదర్శకంగా నిలిచినట్లు తెలిపారు. జాతర చైర్మన్ కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా మాట్లాడుతూ అన్ని శాఖల అధికారుల సమిష్టి కృషితోనే జాతర విజయవంతంగా పూర్తయిందని స్పష్టం చేశారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులకు, పారిశుద్ధ్య కార్మికులకు, పోలీస్ అధికారులకు ఆలయ అర్చకులచే వేద ఆశీర్వచనం అందించి స్వామివారి తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో సీఐ పులి రమేష్, ఎస్సైలు సాయిబాబు, దివ్య, ముల్కనూర్ పంచాయతీ కార్యదర్శి పూర్ణచందర్, అర్చకులు రాజయ్య, మొగిలిపాలెం రాంబాబు, వినయ్ శర్మ, శ్రీకాంత్, ఆలయ సిబ్బంది సందీప్, శ్రీధర్, పంచాయతీ కార్యదర్శులు, పారిశుద్ధ్య కార్మికులు ఉన్నారు.

# మితిమీరిన వేగం ప్రాణసంకటం

### -అజాగ్రత్తగా వాహనాలు నడపొద్దు
### -వాహనదారులు జాగ్రత్తలు పాటించాలి
### -జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్
### -ప్రమాదాల నివారణ కు వినూత్నంగా ప్రచారం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 18,మేజర్ న్యూస్ (సూర్య ):మితిమీరిన వేగంతో వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు గురై కుటుంబ సభ్యులకు తీరని దుఃఖాన్ని మిగిల్చుతున్నారని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్ అన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈ క్రమంలో రోడ్డు నిబంధనలపై ఎన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించినా వాహనదారులు కొద్దిరోజులు మాత్రమే నిబంధనలు అనుసరిస్తూ మళ్లీ యథావిధిగా మారుతున్నారని అన్నారు.ఏ విషయంలోనైనా చట్టాలు కఠినంగా అమలు చేస్తే వచ్చే ఫలితాల కన్నా ప్రజలు స్వచ్ఛందంగా చట్టం పరిధిలో నడుచుకుంటేనే ఆశించిన ఫలితాలు వస్తాయని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతిఏటా దేశవ్యాప్తంగా రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తారు. ఇందులో భాగంగా ఇప్పటికే జిల్లావ్యాప్తంగా రవాణా, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వాహనదారులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.

అజాగ్రత్తగా వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు గురై మరణించిన వారిలో హెల్మెట్ లేకుండా, సీట్ బెల్టు లేకుండా, పరిమితికి మించి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురైన వారే అధికంగా ఉన్నారు.

**జాగ్రత్తలు పాటిస్తే...... వినూత్నంగా ప్రచారం**

వాహనదారులు జాగ్రత్తలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చు. ముఖ్యంగా తాగి వాహనాలను నడిపే వారి వల్ల, ర్యాష్ డ్రైవింగ్ వల్ల జరిగే రోడ్డు ప్రమాదాలతో భారీగా ప్రాణనష్టం జరిగే ఆస్కారం ఉంటుంది. కాబట్టి తాగి వాహనాలు, ర్యాష్ డ్రైవింగ్ చేయకూడదు. 18 సంవత్సరాలు నిండిన తర్వాత రవాణా శాఖ నుంచి డ్రైవింగ్ లైసెన్స్ పొందిన తర్వాతనే వాహనాలు నడపాలి. సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ఆస్కారం ఉండటంతో సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపకూడదు. వాహనడ్రైవర్లు ఎక్కువ గంటలు వాహనాలను నడపడం వల్ల అలసిపోయి నిద్రలోకి జారుకొని అర్ధరాత్రి తెల్లవారుజాము వరకు రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతాయి. డ్రైవర్లు అలసిపోయే వరకు ఎక్కువ గంటలు వాహనాలను నడపకూడదు. పరిమితికి మించి వాహనాల్లో



ప్రయాణికులను ఎక్కించుకోకూడదన్నారు.

**వినూత్నంగా ప్రచారం**

జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలను పురస్కరించుకుని ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాలతో పోలీస్ అధికారులు రోడ్డు ప్రమాదాల నివారణ కోసం జిల్లాలో వాహనదారులకు, ఆటోడ్రైవర్లకు, లారీ డ్రైవర్లకు, ఆర్టీసి డ్రైవర్లతోపాటు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రోడ్డు నిబంధనలు అతిక్రమించే వారికి జరిమానాల రూపంలో నగదు వసూలు చేసే అధికారులు ప్రస్తుతం ప్రజల్లో మార్పు రావడం కోసం వినూత్నంగా జరిమానాలకు బదులుగా హెల్మెట్, సీటుబెల్టు ధరించని వాహనదారులకు పూలు అందిస్తూ మార్పును కోరుకుంటున్నారు.రోడ్డు ప్రమాదాల నివారణ కోసం రవాణా, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సంయుక్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. రోడ్డు ప్రమాదాలు జరగకూడదంటే వాహనదారుల్లో స్వచ్ఛందంగా మార్పు రావాలి. మితిమీరిన వేగంతో వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తే కుటుంబ సభ్యులకు కలిగే ఆవేదనను ప్రతి ఒక్కరు దృష్టిలో ఉంచుకోవాలి. చట్టాలను అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అని ఎస్పీ తెలిపారు.

## మున్నూరు కాపు సంఘం నూతన కమిటీల ఎన్నిక





ఇనుగుర్తి, జనవరి 18, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండలం కేంద్రం మరియు అయ్యగారి పల్లి గ్రామానికి మున్నూరు కాపు సంఘం అధ్యక్షులను శుక్రవారం ఆ సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన మున్నూరు కాపు సంఘం సమావేశంలో ఇనుగుర్తి మున్నూరు కాపు సంఘం అధ్యక్షులుగా కొనటం నాగేందర్,ఉపాధ్యక్షులుగా పింగిలి వీరన్న,కొణతం వెంకన్న లను అదేవిధంగా అయ్యగారి పల్లి మున్నూరు కాపు సంఘం అధ్యక్షులుగా మలిశెట్టి రవి,ఉపాధ్యక్షులుగా బొళ్ళు కృష్ణ,మెట్టు రాజు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో వద్దిరాజు దేవేందర్,నీలం శ్రీనివాస్,తుంపిల్ల శ్రీనివాస్,చందా గోపి,మామిడి శోభన్,మున్నూరు కాపు సంఘం సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సిసి రోడ్డు పనులు ప్రారంభించిన కట్కూరి.



పరకాల రూరల్ జనవరి 18 మేజర్ న్యూస్: పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు పరకాల మండలం కామారెడ్డి పల్లి గ్రామంలో కాంగ్రెస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నాలుగు లక్షల వ్యయంతో నూతన సిసి రోడ్డు పనులు ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి హాజరై నూతన సిసి రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ పంచాయతీరాజ్ అధికారులు కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీ ఆర్ వర్ధంతి వేడుకలు



కురవి జనవరి 18,మేజర్ న్యూస్ (సూర్య):తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలను శనివారం స్టేషన్ గుండ్రాతి మడుగు గ్రామంలో ఎన్టీ ఆర్ అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన తునగర్ విజయ్ కుమార్ లయన్స్ క్లబ్ మెంబెర్స్,సాయి గౌరి జూవెలర్స్ అధినేత గార్ల) ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమం లో దేవత్ కబీర్, బానోత్ లచ్చిరాం, మాలోత్ సూర్య నాయక్, ఆలేటి సూరయ్య దేవత్ గోపాల్, అప్పయ్య, ప్రసాద్, వీరన్న, జైపాల్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం

**డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్**

**రైతుభరోసా, రేషన్ కార్డు,ఇందిరమ్మఇండ్ల పై సర్వేనిర్వహణ**

**మండల ప్రత్యేక అధికారిని పద్మ**



నెల్లికుదురు జనవరి 18 మేజర్ న్యూస్(సూర్య) కాంగ్రెస్ పార్టీ తీసుకున్న ప్రతిష్టాత్మక హామీలను తప్పకుండా నెరవేరుస్తూ ప్రజాపాలనలో అభివృద్ధి సాధ్యమవుతుందని డిసిసి ఉపాధ్యక్షులు గూగులోతు బాలాజీ నాయక్ అన్నారు. శనివారం మండలంలోని రత్తిరాంతండాలోమండల ప్రత్యేక అధికారిని పద్మ ఆధ్వర్యంలోపంచాయతీ కార్యదర్శి అనిల్,రెవిన్యూ అధికారి రాజశేఖర్,వ్యవసాయ అధికారి ప్రవీణ్ తండాలోని రైతు భరోసా,రేషన్ కార్డులు,భూమిలేని రైతులకు12వేల ఆర్థిక సహాయం,ఇందిరమ్మ ఇండ్లపై సర్వే నిర్వహించారు. అనంతరం బాలాజీ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ పేదవాడు రైతులు మోసపో కూడదనిప్రభుత్వం ప్రతిష్టాత్మక చర్యలు చేపడుతుందని అన్నారు. ఎవరికి అన్యాయం జరగకుండా న్యాయబద్ధమైన పాలన కాంగ్రెస్లోనే జరుగుతుందనిఅన్నారు. ఈ కార్యక్రమంలోగ్రామపార్టీఅధ్యక్షులుసురేష్ నాయక్,ఏఎంసి డైరెక్టర్ భాస్కర్ నాయక్, దేవేందర్,వెంకన్న,హత్తిరాం,లాలోజి బాబ్జి,సుమన్,రవితేజ, నరేష్,వీరన్న, చందూలాల్, వెంకన్న,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూమిలేని నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలి

**బలిసినోడి కె అన్ని పభుత్వ సంక్షేమ పథకాలా**

**జాబ్ కార్డు కలిగి భూమిలేని వారికి మాత్రమే ఆత్మీయ భరోసా అందజేయాలి**

**రాష్ట్ర మాల మహానాడు అధికార ప్రతినిధి నీరటి రాములు**



పరకాల రూరల్ జనవరి 18 మేజర్ న్యూస్: దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అనువుగా ఉండే సంక్షేమ పథకాలు అని రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగిస్తూ దేశంలోనే మొదటి స్థానంలో తెలంగాణ రాష్ట్రం నిలిచిందని తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు అధికార ప్రతినిధి నీరటి రాములు హర్షం వ్యక్తం చేశారు . కానీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్యంలో జనవరి 26వ తేదీ ప్రవేశపెడుతున్న నాలుగు సంక్షేమ పథకాలలో భాగంగా ఇందిరమ్మ రైతు భరోస సంక్షేమ పథకం ప్రతి గ్రామంలో ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగి ఉన్న నిరుపేదలకు రెండు పర్యాయాలుగా 12,000/ ఆర్థిక సహాయం అందించే కార్యక్రమం చాలా గొప్ప కార్యక్రమాన్ని అయితే 2023 సంవత్సరం 2024 సంవత్సరంలో కనీసం 20 రోజులు పని దినాలు చేసినవారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందజేయాలి అనుకుంటే ఈ సంక్షేమ పథకాలు కూడా బలిసినోడికే వెళ్తున్నాయని గ్రామాలలో "భార్య" భర్త" మరియు "కుటుంబం"లో ఎవరి పై భూమి లేని వారిని గుర్తించి అట్టి సంక్షేమ పథకం నిరుపేదల కు అందజేయాలని గత పదేళ్లు రాక్షస ప్రభుత్వంలో ఇంటికి నాలుగు జాబు కార్డ్స్ ఇచ్చి ఉపాధి హామీ పనిని అన్యాక్రాంతం చేయడం జరిగిందని దానిని దృష్టిలో పెట్టుకొని ప్రతి గ్రామంలో కుటుంబం మొత్తంలో భూమి లేకుండా 20 రోజులు ఉపాధి హామీ పనిచేసి ఉన్న వారిని గుర్తించి వారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందజేయాలని అప్పుడే ఈ సంక్షేమ పథకానికి విలువ ఉంటుందని లేకుంటే బలిసినోడికే సంక్షేమ పథకాలు చేరుతాయని అన్నారు. గ్రామాలలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సంక్షేమ పథకాలు వచ్చిన లిస్టులలో భార్య లేక భర్త లేక కుటుంబంలో ఒకరిపై భూమిలేని వారి పేరు ఆత్మీయ భరోసా లిస్టు లో పేరు రావడం జరిగింది కానీ వారి ఇంటిలో అందరిపై భూమి కలిగి ఉండి ఒక్కొక్కరికి ఒక జాబ్ కార్డు వారికి కలిగి ఉండడం వలన భూమిలేని బలిసినోడి కుటుంబానికి ఆత్మీయ భరోసా చేరడం జరుగుచున్నదని అసలే భూమిలేని నిరుపేదల పేర్లు ఆత్మీయ భరోసా లిస్టులలో రాలేదు అని దీన్ని ప్రభుత్వం తక్షణమే గుర్తించి అధికారులతో నివేదిక తయారు చేయించి భూమిలేని నిరు పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు అధికార ప్రతినిధి నీరటి రాములు ప్రభుత్వాన్ని కోరారు.

# గుడుంబా స్థావరాల పై దాడి







తరిగొప్పుల జనవరి 18 మేజర్ న్యూస్ (సూర్య)తరిగొప్పుల మండలంలోని అంకుశపుర్, బోత్తలపర్రే, బొజ్యు తండా, వాచ్యతండా, ఎర్రగుంట తండా, గ్రామాలలో స్పెషల్ డ్రైవ్ లో భాగంగా జనగామ ఎక్సైజ్ పోలీసులు శనివారం రోజున దాడులు నిర్వహించారు ఈ దాడులలో బోత్తలపర్రె గ్రామానికి చెందిన భూక్య కమల మరియు భూక్య లచ్చుమ్మ, అంకుషపూర్ గ్రామానికి చెందిన మూడవత్ లక్ష్మణ్ ల పై కేసు నమోదు చేసి వారి వద్ద నుండి 06 లీటర్ల నాటు సారాయి 05 కేజీల పట్టికను స్వాధీనం చేసుకుని 250 లీటర్ల బెల్లం పానకాన్ని పట్టుబడిన స్థలంలోనే ధ్వంసం చేశామని ఎక్సైజ్ అధికారులు తెలిపారు ఈ కార్యక్రమంలో సిఐ భాస్కరరావు ఎస్సై నరేష్ హెడ్ కానిస్టేబుల్ ఎండి యాకుబ్ కానిస్టేబులు శ్రీనివాస్ సలీం దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## హసన్పర్తి ఎంపీడీవో కు బిజెపి నాయకుల సన్మానం



హసన్పర్తి, జనవరి 18, మేజర్ న్యూస్ (సూర్య).హసన్ పర్తి మండల ప్రజా పరిషత్ ఇంచార్జ్ ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన కరుణాకర్ రెడ్డిని శనివారం మర్యాదపూర్వకంగా కలిసి వారిని సన్మానించిన 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మారపల్లి రామచంద్ర రెడ్డి, వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపల్లి కుమారస్వామి.

## ఈవి శ్రీనివాస్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీసీ సంక్షేమ సంఘం నాయకులు



హసన్పర్తి, జనవరి 18, మేజర్ న్యూస్ (సూర్య). హన్మకొండ రెడ్ క్రాస్ సొసైటీ లో శనివారం జరిగిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు టిపిసీసీ రాష్ట్ర సెక్రటరీ ఇవి శ్రీనివాస్ జన్మదిన వేడుకలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ, బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ లు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బీసీల బలోపేతనికి నిర్విరమంగా కృషి చెయ్యాలని కోరారు.

## ప్రధానమంత్రి జీవన జ్యోతి భీమా రూ. 2 లక్షల చెక్కు అందజేత



నర్సంపేట, జనవరి 18, మేజర్ న్యూస్ (సూర్య): నర్సంపేట పట్టణంలోని యూనియన్ బ్యాంక్ అధికారులు అనారోగ్యంతో మృతి చెందిన ఓ వ్యక్తికి రూ. 2లక్షల భీమా చెక్కును అందజేశారు. ప్రధానమంత్రి జీవన జ్యోతి భీమా యోజన పథకం కింద ఏడాదికి రూ.436 చెల్లించి నల్లబెల్లి మండలానికి చెందిన చల్లా యాదగిరి ఇన్సూరెన్స్ చేసుకున్నట్లు బ్యాంక్ అధికారులు తెలిపారు. గత సెప్టెంబర్ నెలలో యాదగిరి అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ నేపథ్యంలో యూనియన్ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ ప్రశాంత్, బ్యాంక్ స్టాఫ్ రాజేందర్, బ్యాంక్ మిత్ర అడ్డగట్ల శంకర్, పడాల రాజు మృతుని భార్యకు చెక్కు అందజేశారు.

# సంక్షేమ పథకాల సర్వేను పర్యవేక్షించిన అదనపు కలెక్టర్





### ప్రజల సందేహాలనునివృత్తి చేస్తూ సర్వే నిర్వహించాలి అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో

నెల్లికుదురుజనవరి 18 మేజర్ న్యూస్(సూర్య) ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాల అమలునుపారదర్శకంగానిర్వహించాలని అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు.శనివారంమండలంలోనినరసింహుల గూడెం గ్రామంలోఅధికారులు నిర్వహిస్తున్న సంక్షేమ పథకాల అమలు సర్వేనుఅదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో స్వయంగాపర్యవేక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూసర్వేను పారదర్శకంగానిర్వహించాలని,ప్రజల సందేహాలను నివృత్తి చేస్తూ సర్వేను వేగవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీగా నియామకం



తరిగొప్పుల జనవరి 18 మేజర్ న్యూస్ (సూర్య) మండల కేంద్రానికి చెందిన బృంగి శివకుమార్ ను జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీగా నియమిస్తూ నియామక పత్రాన్ని జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి శనివారం రోజున పార్టీ కార్యాలయంలో అందించారు . ఈ సందర్భంగా బృంగి శివకుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ గా బాధ్యతలు అప్పజెప్పిన కొమ్మూరు ప్రతాపరెడ్డికి, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి, గ్రామ శాఖ అధ్యక్షుడు పండుగ కనకయ్య, పింగిలి ఇంద్రారెడ్డి,మంద చంద్రయ్య, కల్వరాజు, ఎడ్ల నవీన్ కుమార్, అర్జుల పోశిరెడ్డి, సిరిగిరి దాసు, అరుణ్రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# లక్షలాదిమంది సమ్మేళనమే జాతర





### లక్షలాదిమంది సమ్మేళనమే జాతర బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి

భీమదేవరపల్లి, జనవరి 18(మేజర్ న్యూస్ సూర్య):లక్షలాదిమంది సమ్మేళనమే జాతర అని, దేశవ్యాప్తంగా ఆధ్యాత్మిక శోభ నెలకొందని బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి అన్నారు. కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శనివారం భద్రకాళి సమేత వీరభద్రస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి కోడె మొక్కులు చెల్లించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తెలుగు రాష్ట్రాల్లో పంట చేతికొచ్చి సంక్రాంతి సంబరాలు తెచ్చిందన్నారు. తెలంగాణలో సంక్రాంతి పర్వదినం పక్షం రోజులు మొక్కులు చెల్లించుకునే కాలమన్నారు. ప్రతి సంవత్సరం సంక్రాంతి వేడుకల్లో భాగంగా వీరభద్ర స్వామిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని, పాడి పంటలతో ప్రజలు ఆనందంగా ఉండాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్, మాజీ జెడ్పిటిసి వంగ రవి, మండల అధ్యక్షులు సురేందర్, మాజీ ఎంపీపీలు అనిత రమేష్, సంఘ సంపత్, నాయకులు ఏనుగు సత్యవతి, మాడిశెట్టి కుమారస్వామి, కృష్ణమూర్తి, దార్న శ్రీనివాస్, గుడికందుల రాజు, జక్కుల రాజు, పూర్ణచందర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాల ఆరవతరగతి ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలి

### ప్రిన్సిపాల్ జి. ఉపేందర్ రావు



నెల్లికుదురు జనవరి 18 మేజర్ న్యూస్(సూర్య) మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతి ప్రవేశాలలో 100 సీట్లు,7, 8, 9, 10, తరగతిలో ఖాళీగా ఉన్న సీట్లలోప్రవేశాలకు అర్హులైన విద్యార్థులుదరఖాస్తు చేసుకోవాలని శనివారం పాఠశాల ప్రిన్సిపాల్ జి ఉపేందర్ రావ్ సూచించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోఒత్తిడి లేని నాణ్యమైన విద్య అందుతుందనిఅర్హులైన విద్యార్థులందరూ ఫిబ్రవరి 28 లోపుదరఖాస్తు చేసుకోవాలనిఅన్నారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ,ఈడబ్ల్యూఎస్,పీహెచ్సీ విద్యార్థులకు 125 రూపాయలు,జనరల్ విద్యార్థులు 200 రూపాయలుచెల్లించాలని,ఈప్రవేశ పరీక్షలు ఏప్రిల్13ననిర్వహిస్తారని తెలిపారు.

## టీఎస్ యుటిఎఫ్ గోడ పత్రిక ఆవిష్కరణ



తరిగొప్పుల జనవరి 18మేజర్ న్యూస్ (సూర్య)తరిగొప్పుల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం రోజున టీఎస్ యుటిఎఫ్ గోడపత్రికను తరిగొప్పుల మండల విద్యాధికారిణి నెల్లుట్ల జానకి చేతుల మీదుగా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోతు రవీందర్ సంపత్ ప్రవీణ్ కుమార్ అమర్నాథ్ సుమలత సుమిత్ర శైలజ విజయ బేబీ యూసఫ్ శ్రీనివాస్ నాగరాణి శ్రీనివాస్ సుల్తానా కవిత రవి కుమారస్వామి సంధ్య మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వడ్లరమేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన పులి రామచంద్రు



నెల్లికుదురుజనవరి 18 మేజర్ న్యూస్(సూర్య) మండల కేంద్రంలోవడ్ల రమేష్ భార్య అరుణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న పులి రామచంద్రు మృతురాలి భర్త రమేష్ వారిపిల్లలకు 5000 రూపాయల ఆర్థిక సహాయాన్నిఅందించి,వారికి వారి కుటుంబానికిమనోధైర్యం చెప్పారు.వారి వెంటగొట్టుముక్కల ఆది రెడ్డి,పోతుగంటి శ్రీనుతదితరులు ఉన్నారు.

# మరిపెడకు త్వరలో వ్యవసాయ మార్కెట్ తీసుకొస్తా



### - ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే డా. జాటోతు రాంచంద్రునాయక్

### - ఈ నెల 26 నుంచి రైతు భరోసా, ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు

### - కళ్యాణ లక్ష్మి,షాదీముబారక్ చెక్కులు పంపిణీ

మరిపెడ,జనవరి 18,మేజర్ న్యూస్(సూర్య):గతంలో కన్నా భిన్నంగా పథకాల్లో పారదర్శకత పాటిస్తున్నట్లు ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డా.జాటోతు రాంచంద్రునాయక్ అన్నారు. శనివారం ఆయన మరిపెడ మండల లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి,షాదీముబారక్ చెక్కులను అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏడాది కాలంలో మరిపెడ మండలంలో కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులు రూ.3.14కోట్లు లబ్ధిదారులకు అందించామన్నారు. మరిపెడలో వంద పడకల ఆస్పత్రికి రూ.26కోట్ల ఫైనాన్స్ క్లీయరెన్స్ కూడా తీసుకొచ్చామని,త్వరలోనే పనులు కూడా టెండరింగ్ అయి ప్రారంభమవుతాయన్నారు. అదే విధంగా మరిపెడలో మున్సిపల్ కోర్టు,సబ్ రిజిస్ట్రార్ కార్యాయలం,వ్యవసాయ మార్కెట్ కూడా త్వరలో తీసుకొస్తామన్నారు.ఇక రూ.156 కోట్లతో కురవి మండలం అయ్యగారిపల్లి వద్ద ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు శంకుస్థాపన చేశామన్నారు. అంతే కాకుండా డోర్నకల్ మండలంలో అధునాతనమైన పరికారాలతో స్కిల్ డెవలప్ మెంట్ కళశాలను ఏర్పాటు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ డి. సైదులు,సీఐ రాజ్ కుమార్, ఆర్ఐ శరత్ కుమార్,కాంగ్రెస్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, పట్టణ అధ్యక్షుడు తాజోద్దీన్,మాజీ సర్పంచులు భూక్య కృష్ణ, పానుగోతు రాంలాల్, మండల నాయకులు వీసారపు శ్రీపాల్ రెడ్డి,కొంపెల్లి సురేందర్ రెడ్డి,షేక్ అఫ్జల్, మాజీ ఎంపీటీసీ సూరబోయిన ఉప్పలయ్య, బోర గంగయ్య,ముదిరెడ్డి లక్ష్మారెడ్డి,గండి వీరభద్రం, బొడ్డు వెంకన్న,గుండగాని వెంకన్న,సర్వర్,యాకుబ్ పాషా,అలువాల ఉపేందర్, మాలోతు బీకు నాయక్, జిల్లా మైనార్టీ నాయకులు సయ్యద్ అఫ్సర్, యువనాయకులు కుడితి నర్సింహా రెడ్డి,గుర్రం నవీన్, యువజన ఉపాధ్యక్షులు జర్పుల విజయ్,బానోత్ నరేష్,మరిపెడ యువజన ఉపాధ్యక్షులు జాటోతు సురేష్,కాంగ్రెస్ కార్యకర్తలు,రెవెన్యూ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థలాన్ని కాపాడుతాం



### నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూమి ఆక్రమణకు ప్రయత్నం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం

### మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్

నర్సంపేట జనవరి 18,మేజర్ న్యూస్ (సూర్య): నర్సంపేట పట్టణంలోనీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థలాన్ని కొంతమంది వ్యక్తులు చదును చేసిన భూమిని పరిశీలించి ఆక్రమణకు ప్రయత్నం చేసిన వారిపై చర్యలు తీసుకోని కళాశాల స్థలాన్ని కాపాడుతామని నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూమిని సంక్రాంతి సెలవుల్లో ఎవరు లేని సమయంలో కొందరు వ్యక్తులు ఆక్రమించడానికి చదును చేశారు,ఇట్టి విషయాన్ని డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో వారి ఆదేశానూసారం స్థలాన్ని పరిశీలించడం జరిగిందని అన్నారు.ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థలాన్ని ఆక్రమించిన విషయాన్ని రెవెన్యూ అధికారులకు తెలియజేయడం జరిగిందని అక్రమార్కులు ఎవరైనా ఉపేక్షించేది లేదని ప్రభుత్వ భూములు కబ్జా చేయాలనుకునే వారిపై చట్టప్రకారం శిక్ష పడేలా చూస్తామని అయన అన్నారు, అంతే కాకుండా ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధి కోసం ఎమ్మెల్యే %ాణఖీ% నిధులనుండి కాంపౌండ్ వాల్ కోసం 15 లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందని, అదేవిధంగా నూతన తరగతి గదుల నిర్మాణానికి 20 లక్షలు రూపాయలు కేటాయించి గదుల నిర్మాణం పూర్తి చేయడం కూడా జరిగిందని,మరొక మూడు గదుల నిర్మాణానికి ప్రతిపాదనలు కూడా పంపించడం జరిగిందని అన్నారు, ప్రభుత్వ విద్య సంస్థలను కాపాడాలని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని లక్ష్యంతో వాటి అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కృషి చేస్తున్నారు అని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# ఆస్తి పన్నులో 50శాతం తగ్గుదల

## - మరిపెడ మున్సిపల్ చివరి కౌన్సిల్ తీర్మానం



మరిపెడ,జనవరి 18,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ మున్సిపాలిటీలోని ప్రజలకు ఆస్తి పన్నులో తగ్గుదల కోసం శనివారం మరిపెడ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం చైర్ పర్సన్ గుగులోతు సింధూర రవి నాయక్,కమిషనర్ కే.నరేష్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశంలో మరిపెడ పురపాలక సంఘం పరిధిలో గృహాలకు గల ఆస్థి పన్ను 50 శాతం తగ్గించాలని కోరుతూ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్,ప్రభుత్వానికి సిఫారసు చేశారు. మున్సిపాలిటీ పరిధిలో గృహాలకు విధించిన ఆస్తిపన్ను ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కంటే ఎక్కువగా ఉందని,ఇళ్లకు ఆనుకుని ప్రక్కనే మున్సిపాలిటీ పరిధిలోని ఇళ్లకు విపరీతమైన పన్ను వ్యత్యాసం ఉండటంవల్ల ఆస్తిపన్ను చెల్లింపులో ప్రజలు ఇబ్బందులకు గురైయ్యారు. ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది.దీంతో నిర్ధారణతో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్, ప్రక్క మున్సిపాలిటీలు తొర్రూర్, డోర్నకల్,మహబూబాబాద్ లో రేటుతో సమానంగా పన్నులను సరిచేయాలని, లేని పక్షంలో ప్రస్తుత ఆస్థి పన్నుల నుండి 50 శాతమైన తగ్గించేలా ప్రభుత్వానికి కౌన్సిల్ నుంచి తీర్మానం చేసి పంపినారు.డోర్నకల్ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్ సూచనలతో వినతి పత్రం ప్రభుత్వానికి నివేదించినట్లు కోరం తెలిపింది.ఈ తీర్మాణం సీఎండీఏ కార్యాలయం నుంచి అనుమతి పొందితే మున్సిపల్ ప్రజలకు భారీ ఉపశమనం లభించనుంది. ఈ సమావేశంలో వైస్ చైర్మెన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, కౌన్సిలర్లు బానోత్ శ్రీను,రేఖ లలితా వెంకటేశ్వర్లు, పానుగోతు సుజాత వెంకన్న, బోడ పద్మ కోటేష్,ఊరుగొండ శ్రీనివాస్,బానోత్ కిషన్, వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి, బాదవత్ హతిరాం,ఎడెల్లి పరశురాములు,బయ్య బిక్షం,గంధసిరి ఉపేంద్రా లింగమూర్తి, జాటోతు కౌసల్యా గణేష్,కో-ఆప్షన్ సభ్యులు ఉప్పల నాగేశ్వర రావు, షేక్ మక్సూద్, మున్సిపల్ మేనేజర్,కే. శ్రీనివాస్,కార్యాలయ సిబ్బంది తదితరులున్నారు.

## అభివృద్ధి చేయడానికి ఉద్యమకారుడికి అవకాశం కల్పించాలి- వీరగాని మల్లేశం

### గ్రామంలోఅన్నిరకాలఅభివృద్ధిఉద్యమకారులతోనే సాధ్యమవుతుంది



నెల్లికుదురు జనవరి18 మేజర్ న్యూస్(సూర్య) తెలంగాణ సాధనలోఉద్యమించి,గ్రామంలో అభివృద్ధి చేయడానికి ఈ ఉద్యమకారుడికి అవకాశం కల్పించాలని తొర్రూరు వ్యవసాయ మార్కెట్ మాజీడైరెక్టర్ వీరగాని మల్లేశం అన్నారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక అతిథి గృహంలోఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వీరగాని మల్లేశం మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికలలో సర్పంచ్ అభ్యర్థులబరిలో నిలబడబోతున్నానని,తాను ఉద్యమ సమయంలో రాష్ట్ర ఏర్పాటులో చాలాకృషి చేశానని,అదేవిధంగా గ్రామ అభివృద్ధిలో తనకు స్థానం కల్పించాలని అన్నారు.గ్రామంఅభివృద్ధి పథంలో సాగాలంటే ఈ ఉద్యమకారునికిమీ సహకారం అందివ్వాలని అన్నారు.మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ ఆశీస్సులతో,గ్రామ నాయకులు కార్యకర్తల ప్రోత్సాహంతోసర్పంచులబరిలోనిలవబోతున్నానని అన్నారు.ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలలోమోసం జరగకుండా ప్రతి ఒక్కరికి అందేలా చూసుకుంటానని అన్నారు.

# మందకృష్ణ మాదిగ కు పోలీస్ ప్రొటెక్షన్ ఇవ్వాలి






### - మంద కృష్ణ మాదిగను చంపే కుట్రలు జరుగుతున్నాయి

### - మంద కృష్ణ మాదిగ పై మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తి చేసిన అనుచిత వ్యాఖ్యలపై ఆగ్రహించిన ఎమ్మార్పీఎస్

### - కమలాపూర్ పోలీస్ స్టేషన్లో పసుల రామ్మూర్తి పై ఫిర్యాదు

కమలాపూర్ జనవరి 18 మేజర్ న్యూస్ సూర్య :- ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ను హతమార్చే కుట్ర జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మందకృష్ణ మాదిగకు పోలీసు ప్రొటెక్షన్ ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకిల్ల రాజు మాదిగ డిమాండ్ చేశారు. మంద కృష్ణ మాదిగ పై మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పసుల రామ్మూర్తి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ ఆయన పై కేసు నమోదు చేయాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ముత్యాల రమేష్ ఆధ్వర్యంలో కమలాపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకిల్ల రాజు మాదిగ మాట్లాడుతూ శుక్రవారం రోజు గోదావరిఖని లో పాత్రికేయుల సమక్షంలోనే వర్గీకరణ కోరేవారిని రాష్ట్రం నుండి బహిష్కరించాలని వ్యాఖ్యానించడం సిగ్గుచేటు అన్నారు. వర్గీకరణకు మద్దతు తెలుపుతున్న వారిని సుడో మేధావులు అనడం తగదు అన్నారు. 30 ఏండ్ల ఎమ్మార్పీఎస్ పోరాటంలో ఎన్నడు కూడా ఎవరిని మంద కృష్ణ మాదిగ పల్లెత్తు మాట అనలేదని మాలలు గుర్తెరగాలన్నారు. మాదిగల సహనాన్ని కొద్ది మంది మాల సోదరులు పరీక్షిస్తున్నారని, మాదిగలు సహనం కోల్పోతే ఏం జరుగుతుందో ఊహకు కూడా అందదని హెచ్చరించారు. వర్గీకరణకు మద్దతుగా మాదిగలకు బీసీ సమాజమంతా అండగా నిలుస్తుందని కొంతమంది మాల సోదరులు వారి రాజకీయ స్వలాభం కోసం సమాజానికి మాలలను దూరం చేస్తున్నారని పేర్కొన్నారు. మంద కృష్ణ మాదిగ పై మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తి చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని ముక్కు భూమికి రాకాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు చిలువేరు సంపత్ మాదిగ,జిల్లా కార్యదర్శి శనిగరపు రవీందర్ మాదిగ,జిల్లా నాయకులు నద్దునూరి ప్రసాద్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టిఆర్ వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం




### టిడిపి రాష్ట్ర నాయకులు చిలువేరు రవిందర్

### మండల వ్యవస్థ ను తీసుకువచ్చిన నేత

### రెండు రూపాయల కు కిలో బియ్యం,వృద్ధాప్య పెన్షన్ ప్రవేశ పెట్టిన గొప్ప నాయకుడు

వరంగల్ ప్రతినిధి జనవరి18 మేజర్ న్యూస్(సూర్య)విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి రవీందర్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.నందమూరి తారకరామారావు పార్టీ స్థాపించిన తొమ్మిది మాసాల్లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి ప్రజల వద్దకే పాలన అనే కార్యక్రమాలు చేపట్టి,ప్రజలే దేవుళ్ళు,సమాజమే దేవాలయం అన్న నినాదంతో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పోలీస్ పటేల్, పట్వారి వ్యవస్థ రద్దుచేసి, మండల వ్యవస్థ తీసుకొచ్చి ప్రజల వద్దకే పాలన తీసుకొచ్చిన గొప్ప నాయకుడు నందమూరి తారక రామారావు.రెండు రూపాయలకే కిలో బియ్యం, 35 రూపాయలు వృద్ధాప్య పెన్షన్ ఇచ్చిన గొప్ప నాయకుడు మహనీయుడు మహానుభావుడు నందమూరి తారక రామారావు.అన్నదాత రైతన్నలకు ఉచితంగా కరెంటు ఇచ్చి ఆదుకున్న నాయకుడు ఎన్టీ రామారావు.చేనేత కార్మికులు నేషన వస్త్రాలు అమ్మలేకపోతుంటే రేషన్ షాపులపై జనతా వస్త్రాలపై చీర ధోతి ఇచ్చి చేనేత కార్మికులను ఆదుకున్న నాయకుడు ఆడబిడ్డలకు ఆస్తిలో సమానకైతేనేమి వారి విద్యలో రాణించాలని మహిళ పద్మావతి యూనివర్సిటీ అయితేనేమి ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు విప్లమాత్మకమైన కార్యక్రమాలను చేపట్టిన నాయకుడు.ఈరోజు చట్టసభల్లో మహిళలు ఉన్నారు,అంటే దానికి కారణం నందమూరి తారక రామారావు కృషి తో చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ఆ రోజుల్లోనే అవకాశాలు కల్పించారు.బడుగు బలహీన వర్గాలు ఎస్సీ ఎస్టీ మైనార్టీలో అండగా నిలిచి నా పార్టీ తెలుగుదేశం పార్టీ పేద ప్రజల పార్టీ పేదలకు అండగా ఉండే పార్టీ ని స్థాపించిన పార్టీ లో మేము అందరం కూడా నడవడం చాలా సంతోషకరమైన విషయం.ఈ అన్నదాన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వీరేశం,కాంద్రాతి శ్రీకాంత్, కాంద్రాతి రాజు,శిరబోయిన రాజు,పిట్ట సత్యనారాయణ, పోలెపాక సాయి కుమార్, సింగారపు మురళి,గుర్రం నరసయ్య,నేలపోగుల రమేష్ లింగ బత్తిని పురుషోత్తం ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబా కేంద్రాలపై దాడులు 12 లీటర్ల నాటు సారాయి స్వాధీనం





### ఎక్సైజ్ సీఐ ఎన్ బిక్షపతి

గూడూరు జనవరి 18 మేజర్ న్యూస్ (సూర్య ): గుడుంబా స్థావరాలపై దాడి చేసి 12 లీటర్ల నాటు సారాయి ని స్వాధీనం చేసుకొని 200 లీటర్ల చక్కెర పానకాన్ని ధ్వంసం చేసి ఒకరిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎక్సైజ్ సీఐ ఎన్ బిక్షపతి అన్నారు శనివారం రోజున విలేకరులతో ఆయన మాట్లాడుతూ గుడుంబా ను నిర్మూలించేందుకు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కమలహాసన్ రెడ్డి ఆదేశాల మేరకు జరుగుతున్న స్పెషల్ డ్రైవ్ లో భాగంగా శనివారం రోజున గూడూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని కేసముద్రం మండలం లోని గిర్ని తండా, అమీనపురం, ఎన్టీఆర్ నగర్, బ్రహ్మం గారి గుడి తండా, గ్రామాల్లో గూడూరు ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది నాటు సారాయి కేంద్రాలపై దాడులు నిర్వహించి. ఒకరిపై నమోదు చేసి, ఇద్దరిని అరెస్టు చేయడం జరిగిందని, 12 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకొని, 200 లీటర్ల చెక్కెర పానకాన్ని ధ్వంసం చేసి. 1) నూనె ముత్తమ్మ, %=/శీ%. బ్రహ్మంగారి గుడి తండా, 2) బానోతు నిర్మల, %=/శీ%. బ్రహ్మంగారి గుడి తండా. లను అరెస్టు చేసి ఎమ్మార్వో ముందు బైండోవర్ చేయడం జరిగిందని ఈ దాడులలో గూడూరు భిక్షపతి, గూడూరు ఎస్సై రాజేశ్వరి సిబ్బంది సుధాకర్, నరేష్, గద్దర్, మల్లికార్జున్ పాల్గొన్నారు అని . ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ ఎన్ బిక్షపతి మాట్లాడుతూ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ శ్రీ కమలహాసన్ రెడ్డి ఆదేశాల మేరకు నాటు సారా కేంద్రాలపై నాటు సారా ముడి సరుకు రవాణా దారులపై నిఘా పెంచామని, నాటు సారా తయారుచేసిన, అమ్మిన, కొనినా, రవాణా చేసిన, నాటు సారా తయారీకి ఉపయోగించు ముడి పదార్థాలైన బెల్లం, పట్టిక, నాటు సారా తయారీకి వాడే చెక్కర ఈస్టులను కూడా అక్రమంగా రవాణా చేసిన నిలువ చేసిన చట్ట పరంగా చర్యలు తీసుకోబడతాయని స్పెషల్ డ్రైవ్ లో భాగంగా విస్తృతంగా దాడులు నిర్వహించనున్నామని, ఈ దాడులలో ఎవరైనా పెట్టారే చట్ట వ్యతిరేక పనులు చేస్తూ పట్టుబడిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.

## మహిళలను అన్ని రంగాలల్లో అభివృద్ధి పరిచేందుకు

## ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోంది

### మహిళలకు ఉచిత కుట్టు మిషన్లను పంపిణీ చేసిన

### ఎమ్మెల్యే గండ్ర



శాయంపేట, జనవరి 18,( సూర్య న్యూస్) : మహిళలను అన్ని రంగాలల్లో అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పని చేస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. శనివారం శాయంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్(ఎన్ ఏ సి ) వారి సహకారంతో ప్రజ్వల్ సంఘం శాయంపేట వారి నిర్వహణలో ఉచిత కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని తెలిపారు. మహిళల సాధికారతే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం మహిళలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందజేసారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, మినిమం వెజ్ బోర్డ్ మెంబర్ బాసాని చంద్రప్రకాష్,మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్,పత్తిపాక మాజీ సర్పంచ్ దుబాసి కృష్ణమూర్తి, శాయంపేట గ్రామ శాఖ అధ్యక్షుడు చింతల రవిపాల్, చిందం రవి, బాసని మార్కండేయ, వరదరాజు, వెంకటరమణ,వీరన్న,కోల శీను, లక్ష్మీనారాయణ, శంకరాచారి,తిరుపతి, నిమ్మల రమేష్,రంజిత్,సదయ్య, కట్టయ్య, రంగబాబు, రాజేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

## ఆటోను ఢీకొన్న ఆర్టీసీ అద్దె బస్సు

### ఇద్దరు మహిళల మృతి,ఒకరికి గాయాలు



హనుమకొండ ప్రతినిధి, జనవరి 18 మేజర్ న్యూస్ సూర్య:ఆర్టీసీ అద్దె బస్సు ఆటోను ఢీకొన్న దుర్ఘటనలో డ్రైవర్ కు తీవ్ర గాయాలు కాగా ప్రయాణిక మహిళలు ఇద్దరూ మృతి చెందారు. ఈ మేరకు ఎనుమాముల ఎస్సై ఏ రాఘవేందర్ వివరాలు తెలుపుతూ ఆరేపల్లి మహాత్మ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ కళాశాల ముందు గల రోడ్డుపై ములుగు నుండి వరంగల్ వైపు వెళ్తున్న ఆటోను వరంగల్ నుండి భూపాలపల్లి వెళ్తున్న ఆర్టీసీ అద్దె బస్సు ఎదురుగా ఢీకొనగా ఆటోలో ప్రయాణిస్తున్న గండ్రాది కనక లక్ష్మి(67) ఘటన స్థలంలో చనిపోగా, భూపతి సాంబలక్ష్మి(65) ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించింది. ఆటోడ్రైవర్ పూదరి భూమయ్యకు గాయాల పాలయ్యారు. మృతురాలు కనకలక్ష్మి కొడుకు గండ్రాతి రవి ఫిర్యాదు మేరకు ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్ రాజబాబు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కమ్యూనిస్టులు కృషి చేయాలి



### సిపిఐ అధ్యయన

### తరగతుల్లో రిటైర్డ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ వెంగళ్ రెడ్డి

హనుమకొండ ప్రతినిధి, జనవరి 18, మేజర్ న్యూస్ సూర్య: దేశంలో లౌకిక,ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కమ్యూనిస్టుల కృషి చేయాలని రిటైర్డ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎం. వెంగళ్ రెడ్డి అన్నారు. శనివారం హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అధ్యక్షతన జరిగిన ప్రజాసంఘాల నిరంతర రాజకీయ అధ్యయన తరగతులకు వెంగళ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మతతత్వ హిందూ రాజ్యాన్ని స్థాపించడం కోసం బిజెపి ఆర్ఎస్ఎస్ చేపడుతున్న విధానాలను వ్యతిరేకించాలని, ప్రజాస్వామ్య వ్యవస్థను పరిరక్షించాలని అన్నారు.ఇందుకోసం దేశంలో ప్రత్యామ్నాయ శక్తులుగా కమ్యూనిస్టులు ఎదగాలని సూచించారు. కార్పొరేట్ శక్తులకు లక్షల కోట్ల రూపాయలు రాయితుల పేరిట.. ఆర్థిక వ్యవస్థను కట్టబెట్టడం లాంటివి కేంద్ర ప్రభుత్వం దుందుడుకు చర్యలకు నిదర్శనం అన్నారు.దేశంలో విద్య వైద్యం ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం.. కృషి చేయాలన్నారు. ప్రశ్నించే తత్వాన్ని నిరంతరం యువతలో అభివృద్ధి చేయాలన్నారు. కొఠారి కమిషన్ సిఫారసులను అమలు చేస్తే ఎంతో మేలు అని, ఈ దేశం దారిద్ర దిగువ రేఖకు ఉండి దుర్భర జీవితం గడుపుతున్న ప్రజలను దూరం ఉంచేది ఒక విద్య మాత్రమేనని, కానీ పాలకులు తీవ్ర నిర్లక్ష్యం చేస్తూ విద్య మీద నిరంతరం బడ్జెట్లో తగ్గించుకుంటూ పోతున్నారని అన్నారు. నూతన విద్యా విధానం-2020 చట్టాన్ని తీసుకువచ్చి విద్యను పూర్తిగా అన్ని వర్గాలకు దూరం చేస్తున్నారని, ఇది దేశ అభివృద్ధికి ప్రజలను చేయడమేనని చెప్పారు.దేశంలో ప్రజాస్వామ్య ముసుగులో కార్పొరేట్ సంస్థల కనసన్నల్లో రాజకీయాల కొనసాగుతున్నాయన్నారు. దేశ సంపద కొద్ది మంది చేతుల్లో ఉండడం ప్రజలను అభివృద్ధికి ఆమడ దూరం పెట్టడంలో భాగమేనని అన్నారు. రైతుల ఆత్మహత్యలు 1990 నుండి ఇప్పటివరకు పరంపరగా కొనసాగుతా ఉన్నాయని, రైతులు పండించిన పంటలు ఇచ్చి గిట్టుబాటు ధరలు వ్యవసారంగాన్ని కాపాడుకోవాలన్నారు. గతదశాబ్ద కాలం నుండి ధనికులు పేదల మధ్య అంతరం పెరుగుతుందన్నారు. జీఎస్టీ ని పెట్టుబడుదారులు కార్పొరేట్ కంపెనీలు తీవ్ర నిర్లక్ష్యం చేయడం వలన అన్ని వర్గాల ప్రజల మీద పెనుబారం పడుతూ పన్నులు కడుతున్నారని, ప్రపంచంలో ఏ దేశంలో లేని విధంగా జీఎస్టీని మనదేశంలో అమలు చేస్తున్నారని చెప్పారు. కృత్రిమ మీద ఆర్టిఫిషియల్ ద్వారా నిరుద్యోగం నిరంతరం పెరుగుతూ పెరిగే అవకాశం ఉందని, కార్పొరేట్ కంపెనీలకు వ్యవసాయాన్ని కట్టడం పెట్టడం వ్యతిరేకంగా ఈ దేశ రైతాంగం తీవ్ర నిరసన చేయడం మూడు నల్ల వ్యవసాయ చట్టాలను తిప్పి కొట్టడం వల్ల రైతన్న ఊపిరి పీల్చుకుందని తెలిపారు. గుజరాత్ మార్వాడీలు లక్షల కోట్ల రూపాయలను అప్పులను బ్యాంకులో డబ్బు తీసుకుని ఎగ్గొడుతున్నారన్నారు. ఈ క్లాసులలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రె లక్ష్మణ్, మునగాల బిక్షపతి, భాషబోయిన సంతోష్, యేషబోయిన శ్రీనివాస్, జక్కు రాజు గౌడ్, బత్తిని సదానందం, వేల్పుల సారంగపాణి, రాసమల్ల దీన, మాలోత్ శంకర్ నాయక్, గోకల రాజయ్య, ఇల్లందల రాములు, కొట్టే వెంకటేష్, రమాదేవి, గుంటి రాజేందర్, ధర్మల రామ్మూర్తి, వెంకటరాజం, నిమ్మల మనోహర్, రత్నం పాల్గొన్నారు.

# పెద్దకోడెపాకలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు పథకాలపై సర్వే పని తీరును పరిశీలించిన ఎమ్మెల్యే





**- గ్రామంలో సర్వే పై గ్రామస్తులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే**

**- ఎంపీడీవో పై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే.**

**-లబ్ధిదారుల జాబితాను క్షేత్రస్థాయిలో పకడ్బందీగా పరిశీలన చేయాలి**

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**

శాయంపేట, జనవరి 18, ( సూర్య న్యూస్ ) : ప్రభుత్వం ఈ నెల 26 నుంచి నాలుగు కొత్త పథకాలు అమలు చేయనున్న నేపథ్యంలో అర్హుల జాబితాను క్షేత్రస్థాయిలో పకడ్బందీగా పరిశీలన చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం పెద్దకోడెపాక గ్రామంలో నాలుగు పథకాల లబ్ధిదారుల ఎంపిక కు సంబందించి ఫీల్డ్ వెరిఫికేషన్ ను స్వయంగా పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఈ నెల 26న రిపబ్లిక్ డే పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకువస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన జరిపి, గ్రామసభల ద్వారా అర్హులైన లబ్ధిదారుల జాబితాను రూపొందించాలని ఫీల్డ్ విజిట్ ను పరిశీలించి అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా, లబ్ధిదారుల జాబితాను రూపొందించడంలో అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. అంతకుముందు గ్రామంలో నాలుగు పథకాలకు సంబంధించి సర్వే జరుగుతున్న విషయం ముందస్తు సమాచారం లేదని గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, అక్కడున్న ఎంపీడీవో ఇతర అధికారులపై ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సమాచారం ఎందుకు ఇవ్వలేదని అడగ్గా, పొంతన లేని సమాధానం చెప్పడంతో ఎమ్మెల్యే సీరియస్ అయ్యారు. వెంటనే హన్మకొండ జిల్లా కలెక్టర్ కు ఎమ్మెల్యే ఫోన్ చేసి ఎంపీడీవో పని తీరు సరిగా లేదని చెప్పారు. ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టబోతున్న నాలుగు పథకాలల్లో నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని, క్షేత్రస్థాయిలో గ్రామాలల్లో ఇందిరమ్మ కమిటీ సభ్యులను సమన్వయం చేసుకొని వివరాలను సేకరించాలని అక్కడున్న అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎమ్మార్వో కలవల సత్యనారాయణ, ఎంపీడీవో, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి మినిమం వెజ్ బోర్డ్ మెంబర్ బాసాని చంద్రప్రకాష్ మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్ బుజ్జన్న పత్తిపాక మాజీ సర్పంచ్ దుబాసి కృష్ణమూర్తి, పెద్దకోడెపాక సజి సర్పంచ్ అబ్బు ప్రకాష్ రెడ్డి, చింతల రవిపాల్,చిందం రవి,బాసని మార్కండేయ,వరదరాజు, వీరన్న, లక్ష్మీనారాయణ, శంకరాచారి, తిరుపతి, నిమ్మల రమేష్,రంజిత్,సదయ్య, కట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి బీసీ కవులు కళాకారుల మద్దతు




**వేల గొంతులు - లక్ష డప్పులు మహాప్రదర్శనను విజయవంతం చేయాలి**

**అలుపెరుగని ఉద్యమాలు చేసిన మందకృష్ణ మాదిగ పోరాటం చిరస్మరణీయం**

హన్మకొండ ప్రతినిధి, జనవరి 18, మేజర్ న్యూస్ సూర్య:మాదిగల పోరాటానికి సంఘీభావంగా బీసీలు, అనగారిన వర్గాల ప్రజలు సంకకు డప్పేసుకొని హనుమకొండకు తరలాలని ప్రముఖ కవి, రచయిత మిట్టపల్లి సురేందర్ పిలుపునిచ్చారు. శనివారం జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పోరాటం సామాజిక న్యాయానికి నిలువెత్తు నిదర్శనమని, భారత అత్యున్నత న్యాయవ్యవస్థ సుప్రీంకోర్టు తీర్పుకనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను తక్షణమే అమలు చేయాలని కోరుతూ మందకృష్ణ మాదిగ ఈ నెల 20న తలపెట్టిన వేయి గొంతులు – లక్ష డప్పుల దండోరా సంస్కృతిక మహా ప్రదర్శన కార్యక్రమానికి బీసీ కవులు, కళాకారులు మేధావులుగా సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నారని, మాదిగల పోరాటానికి సంఘీభావంగా బీసీలు అణగారిన వర్గాల ప్రజలు సంకకు డప్పేసుకుని హన్మకొండ కు తరలాలని ప్రముఖ తెలంగాణ ఉద్యమ కవి మిట్టపల్లి సురేందర్ మందకుమార్ మాదిగ పిలుపునిచ్చారు.ఎస్సి వర్గీకరణ పోరాటానికి మద్దతుగా వేల గొంతులు లక్ష డప్పుల దండోరా సంస్కృతిక మహా ప్రదర్శన విజయవంతం కోసం బీసీలు రాష్ట్ర వ్యాప్త పర్యటనలో దరువు అంజన్న, ప్రముఖ రచయితల బృందం హన్మకొండ జిల్లాకు వచ్చేయగా కవులు, కళాకారులు, రచయితలు మొదటగా వేయి స్తంభాల గుడి నుండి అంబేద్కర్ విగ్రహం వరకు రాలి కొనసాగుతుందని,ముఖ్యఅతిథిగా మందకృష్ణ మాదిగ హాజరవుతారని తెలిపారు. సామాజిక ఉద్యమాల చరిత్రలో మూడు దశాబ్దాలుగా అలుపెరుగని పోరాటం కొనసాగిస్తున్న మందకృష్ణ మాదిగ ఉద్యమం చిరస్మరణీయమైనదని అన్నారు. ఎస్సి వర్గీకరణను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని, మూడు దశాబ్దాల పోరాటానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సి వర్గీకరణను అడ్డుకోవడం సామాజిక న్యాయాన్ని సమాధి చేయడమే అవుతుందని అన్నారు. న్యాయమైన పోరాటానికి బిసి లు గా మద్దతుగా నిలవాల్సిన బాధ్యత మన మీద ఉన్నదని, అందుకోసం మనం కూడా దండోరా పోరాటానికి సంఘీభావంగా బీసీలం సంకకు డప్పు వేసుకొని హనుమకొండకు తరలాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వేల్పుల సూరన్న, బొడ్డు దయాకర్, మంద రాజు, బండారి సురేందర్, గద్దల సుకుమార్, బొచ్చు తిరుపతి, మంద స్వరాజ్, కిరణ్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల అభివృద్ధి పై చర్చించిన కుడా చైర్మన్ వెంకట్రామ్ రెడ్డి







హన్మకొండ ప్రతినిధి, జనవరి 18, మేజర్ న్యూస్ సూర్య:మెట్టు రామలింగేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికై దేవాలయ ఛైర్మన్ రఘుచందర్ రావు కుడా కార్యాలయంలో కుడా చైర్మన్ ఇనుగాల వెంకటరామ్ రెడ్డి ని మర్యాద పూర్వకంగ కలిసారు. మెట్టు గుట్ట సీత రామచంద్ర స్వామి, రామలింగేశ్వర స్వామి, దొంతులమ్మ ఆలయ అభివృద్ధికి పరిపాలన అనుమతులు ఇవ్వాలని, శాశ్వత లైట్లు ఏర్పాటుచేయాలని, సీసీ రోడ్లను నిర్మాణం చేయాలని, డ్రైనేజీ వ్యవస్థ, బతుకమ్మ కుంట సుందరీకరణ వంటి ప్రతిపాదిత అంశాలను ఈ సందర్భంగా చర్చించారు. ఇందుకు కూడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి సానుకూలంగా స్పందించారు.

**వేయి స్థంబాల దేవాలయ అభివృద్ధికి వినతి పత్రం అందచేసిన ఆలయ ప్రధాన అర్చకులు**

వేయి స్తంభాల దేవాలయం ప్రధాన అర్చకులు గంగు ఉపేందర్ శర్మ, సీనియర్ అసిస్టెంట్ మధుకర్ లు శనివారం కుడా కార్యాలయంలో కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి ని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. దేవాలయ అభివృద్ధి, పార్కింగ్ స్థల సేకరణ కోసం దేవాలయం చుట్టూ ఉన్న ఇంటి యాజమానులతో చర్చించి అట్టి గృహలను తొలగించి వారికి పరిహారం, మంచినీరు వసతి, ఆహ్లాదకరమైన గార్డెన్లు, మరుగు దొడ్లు, డ్రైనేజి వ్యవస్థలను ఏర్పాటు చేయాలని కోరారు. హృదయ్ పథకంలో కళాకారుల కోసం ఏర్పాటు చేసిన మినీ గార్డెన్ వేదికను విస్తరించి రేకుల షెడ్ ఏర్పాటు చేసి ఫంక్షన్స్ కోసం పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలని, భక్తుల సౌకర్యం కోసం దేవాలయ ప్రాంగణంలో వాటర్ టాంక్ ల ఏర్పాటు తదితర విషయాలను చర్చించారు. ఈ సందర్భంగా కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ తప్పకుండా ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ల సహకారంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి నిధులు సమకూర్చి అభివృద్ధి చేపడతామని, అలాగే ప్రసాద పథకంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన స్కీములో ఈ దేవాలయం చేర్చాలని, త్వరలోనే డిపిఆర్ తయారు చేసి ఎంపీ కడియం కావ్య కు నివేదిక అందజేయాలని కూడా అధికారులను ఆదేశించారు.